నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
సోమవారం | 19 ఆగస్టు 2024 | www.navatelangana.com

కోదండరాంకు విద్యుత్ జేఏసీ నాయకుల సన్మానం

నవతెలంగాణ కోహీర్



ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను ఆయన నివాసంలో మండలంలోని విద్యుత్ జేఏసీ నాయకుడు ప్రశాంత్ కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని తన భుజాలపై వేసుకుని నడిపించిన ప్రొఫెసర్ కోదండరాంను గత ప్రభుత్వం గుర్తించపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రజా సమస్యలపై గొంతెత్తితే ప్రొఫెసర్ కోదండరాంను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు కోదండరాం సేవలను గుర్తించి ఎమ్మెల్సీ పదవిని అప్పగించారన్నారు. రానున్న రోజుల్లో మంత్రి వర్గంలో కోదండరాంకు స్థానం కల్పించాలని ఆయన కోరారు.

దేశంలో మహిళలకు రక్షణ కరువైంది

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట



దేశంలో మహిళలకు రక్షణ కరువైందని, మహిళా రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ కోరారు. కలకత్తాలో డాక్టర్‌పై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిద్దిపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మహిళా సంఘం నాయకురాలు చెప్పాల బాలమణి మాట్లాడుతూ సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే తాత్కాలికంగా స్పందించి, నిందితులని వదిలేస్తున్నారన్నారు. మహిళా ముఖ్యమంత్రి ఉన్న చోట మహిళలకు రక్షణ కరువవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెర్క అంజి, ఉపాధ్యక్షులు బత్తుల అభిషేక్, భాను, నవ నవదీప్, చిక్కి, పండు తదితరులు పాల్గొన్నారు...

ప్రభుత్వ, శిఖం భూములను కాపాడాలి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ శిఖం భూములు కాపాడాలని, కబ్జా చేసిన భూములు ప్రభుత్వం తీసుకోవాలి సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో ప్రభుత్వ భూములు, గ్రామకంఠం, అసైన్మెంట్, వక్ఫ్ బోర్డు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్ భూములు మాయమయ్యాయన్నారు. అక్రమంగా రియల్ ఎస్టేట్ వెంచర్ చేయడంతో పాటు కంపెనీలకు కట్టబెట్టారని ఆరోపించారు. వాటన్నిటిని సర్వే నిర్వహించి ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ నియోజకవర్గం హైదరాబాద్‌కు దగ్గరగా ఉండడం రీజినల్ రింగ్ రోడ్ రావడం, పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో ఈ ప్రాంతం భూముల విలువ కోట్ల రూపాయల్లో ఉంటుందన్నారు. దీంతో మర్కుక మండలం ములుగు, గజ్వేల్ మండలాల్లో గ్రామ కంఠం అసైన్మెంట్, శిఖం బఫర్ జోన్లలో భూములను కబ్జా చేశారని, అక్రమంగా నిర్మాణాలు ఏర్పాటు చేశారన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా శిఖం బఫర్ జోన్‌లో అక్రమంగా రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలిశాయని, అనేక సంస్థలు, కంపెనీలు, పెట్రోల్ బంకులు నిర్మాణాలు ఏర్పాటు చేశారన్నారు. అక్రమంగా ఆక్రమించిన వాటిని వెంటనే బయటకు తీయాలని హైదరాబాదులో హైడ్రా తరహాలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆస్తులను, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు కాపాడాలని కోరారు. కబ్జాలు చేసిన వారిపై, ప్రభుత్వ రికార్డులు మార్చిన, నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తండ్రిని చంపిన తనయుడు

నవ తెలంగాణ-కొండాపూర్



సమాజంలో రోజురోజుకీ మానవత్వం మంటగలిసిపోతుంది. మానవ సంబంధాలకు, అనుబంధాలకు అర్థం లేకుండా పోతుంది. నవమాసాలు మోసి, కని, పెంచిన తల్లిదండ్రులనే పిల్లలు చూడని పరిస్థితి, ఆస్తుల కోసం రకరకాలుగా వేధిస్తున్న అనేక ఘటనలు ప్రస్తుతం సమాజంలో చోటు చేసుకుంటున్నాయి. తాజాగా.. కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామానికి చెందిన పడమటి అశోక్ రెడ్డి భూమిని అమ్మకుండా అడ్డుపడుతున్నాడని కన్నతండ్రి పాపిరెడ్డి (57)ని విచక్షణారహితంగా ఇనుప పైపుతో తలపై బలంగా కొట్టి చంపగా.. అడ్డు వెళ్లిన తల్లి పద్మమ్మను కూడా కాళ్లపై కొట్టి గాయపరిచాడు. ఈ మేరకు కొండాపూర్ సిఐ చంద్రయ్య కేసు నమోదు చేసుకొని, నిందితుడైన అశోక్ రెడ్డిని అరెస్ట్ చేసి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

కర్ణాటక బస్సు ఢీకొని రిటైర్డ్ ఉపాధ్యాయురాలు మృతి

నవతెలంగాణ-జహీరాబాద్



జాతీయ రహదారిపై అల్లిపూర్ గ్రామం నుంచి ద్విచక్రవాహనంపై మహిళను కర్ణాటక రాష్ట్రానికి చెందిన బస్సు ఢీకొనడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్సై కాశీనాథ్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఆదివారం ఉదయం 9 గంటల సమయంలో అల్లిపూర్ నుండి టీవీఎస్ స్టార్ సిటీ ద్విచక్ర వాహనంపై మేస్త్రి బాబు, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు మొగిలిగారి సువర్ణ (76)లు చర్చికి వెళ న్నారు. అల్లిపూర్ దర్గా సమీపంలో పెట్రోల్ బంక్ ముందర కర్ణాటక డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. సువర్ణ కింద పడడంతో బస్సు ముందు టైరు సువర్ణ తలపై నుంచి పోవడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు మృతురాలి కుమారుడు భూషణ్ దీపక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని జహీరాబాద్ ఎస్సై కాశీనాథ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి బీఆర్ఎస్‌కు లేదని ఆరోపణ

నవతెలంగాణ-బెజ్జంకి



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అధికారం చేపట్టి పదేండ్లు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని..8 నెలల పాలనలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆదివారం కొనియాడారు.నూరుశాతం రైతు రుణమాఫీ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని..సాంకేతిక తప్పిదాల వల్ల రుణమాఫీ వర్తించని రైతులను వెంటేసుకుపి బీఆర్ఎస్ రాజకియం చేస్తోందని రత్నాకర్ రెడ్డి మండిపడ్డారు.రుణమాఫీ వర్తించని రైతులకు రుణమాఫీ వర్తించేల మార్గదర్శకాలను ప్రభుత్వం రుపొందిస్తుందని పూర్తిస్థాయిలో రూ.లక్ష రుణమాఫీ చేయని బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్ముకుని రైతాంగం ఆందోళన చెందవద్దని రత్నాకర్ రెడ్డి సూచించారు. పంటనష్ట పరిహారం,ఎరువులు, విత్తనాలు,వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీ, వరిధాన్యం కొనుగోళ్లలో కోతలు విధించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయిలేదని రత్నాకర్ ఆరోపించారు.

రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నార్సింగి : లారీ డ్రైవర్ అతివేగం వల్ల ద్విచక్ర వాహన దారుడు తీవ్రంగా గాయపడిన సంఘట శనివారం రాత్రి 11 గం ప్రాంతంలో మండల పరిధిలోని జాతీయ రహదారి 44 వల్లూరు వద్ద చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ మండలం ఇస్లాం పూర్ గ్రామంలోని పట్నం ఫార్మ్ హౌస్‌లో ఈస్ట్ ఢిల్లీ కి చెందిన అనురాగ్ భట్టాచార్య (33) మేనేజర్ గా పని చేస్తున్నాడు. ఈ నెల 17 శనివారం సాయంత్రం 5 గం లకు తన స్వంత పని నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై రామాయంపేటకు బయలుదేరాడు. అక్కడ పని ముగించుకుని ఇస్లాంపూర్ తిరిగి బయలుదేరుతూ మండల పరిధిలోని వల్లూరు క్రాస్ వద్దకు రాగానే రాత్రి 11 గం ప్రాంతంలో నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వైపుకు వెళుతున్న లారీని డ్రైవర్ అఫ్సర్ ఖాన్ (21) అజాగ్రత్తగా, అతివేగంగా నడుపుతూ అనురాగ్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుంచి ఢీ కొట్టింది. బలంగా ఢీ కొట్టడం వల్ల రోడ్డు పై పడిపోయిన అనురాగ్ కుడి కాలుకు, నడుము భాగంలో, కుడి కన్ను బొమ్మ పై తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రున్ని 108 వాహనంలో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం సికింద్రబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు అనురాగ్ పని చేస్తున్న ఫార్మ్ హౌస్ సూపర్వైజర్ బోయినీ క్రాంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దిన్ పేర్కొన్నారు.

ఆధ్యాత్మిక భావనలు అవసరం

నవతెలంగాణ-జిన్నారం : జిన్నారం మండల పరిధిలోని కిష్టయ్య పల్లి గ్రామంలో పోచమ్మ తల్లికి మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి, గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం కిష్టయ్య పల్లి గ్రామంలో గాలి పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమనికి వారు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిన్నారం మాజీ జడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారిలు మాట్లాడుతూ ప్రస్తుత ఉరుకుల పరుగుల ఆధునిక యుగంలో ఆధ్యాత్మిక పరమైన కార్యక్రమాలు సమాజానికి ఎంతైనా అవసరం అన్నారు. అంతకుముందు నిర్వాహకులు బాల్ రెడ్డి, ప్రకాశం చారీలకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ బీరప్ప యాదవ్, మాజీ సర్పంచ్ నీరుడి శ్రీనివాస్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బా శెట్టి గారి రాజు, యువ నాయకులు పులిగిల్ల సాయి భరత్, గ్రామస్తులు ఉత్సవ నిర్వాహకులు, ఆలయ పునర్నిర్మాణ ప్రతినిధి బృందం భక్తులు పాల్గొన్నారు.

కొత్త పంచాయతీలకు మోక్షం



- గెజిట్ విడుదలతో లైన్‌క్లియర్
- ఉమ్మడి మెదక్ జిల్లాలో 46 కొత్త జీపీలు
- గ్రామాల్లో వార్డుల విభజన ప్రక్రియ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. గత ప్రభుత్వంలో కొత్త పంచాయతీలను ఏర్పాటు చేశారు. అప్పట్లో అనేక గ్రామాల నుంచి డిమాండ్ వచ్చింది. గ్రామ పంచాయతీగా ఏర్పడేందుకు జనాభా ఉన్నందున కొత్త పంచాయతీగా ప్రకటించాలని కోరుతూ వచ్చాయి. అయితే ఆ డిమాండ్ మేరకు ప్రస్తుత ప్రభుత్వం కొత్త పంచాయతీల ఏర్పాటుకు కసరత్తు షురూ చేసింది. ఈ మేరకు గెజిట్ విడుదల చేసింది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మరో 46 కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడనున్నాయి. వీటిల్లో అత్యధికంగా మెదక్ జిల్లాల్లోనే 22 పంచాయతీలు కొత్తగా ఏర్పడనున్నాయి. కొత్త పంచాయతీల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా వార్డుల విభజన చేసే పనుల్ని కూడా షురూ చేశారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో 1615 గ్రామ పంచాయతీలున్నాయి. గత ప్రభుత్వంలో 2018లో రాష్ట్ర వ్యాప్తంగా కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసింది. 500 జనాభా కల్గిన ప్రతి గిరిజన తండాను కూడా గ్రామ పంచాయతీ చేస్తామని చెప్పిన ప్రకారం వేలాది గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. అప్పట్లో మరి కొన్ని గ్రామాలు, తండాల నుంచి కూడా డిమాండ్ వచ్చింది. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లాలో 647, సిద్దిపేట జిల్లాలో 499, మెదక్ జిల్లాలో 469 గ్రామ పంచాయతీలున్నాయి. శివారు గ్రామాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక పరిపాలన సులభమవ్వడమే కాకుండా స్థానికులే ప్రజా ప్రతినిధులు అయ్యేందుకు వీలు ఏర్పడనుంది.

మెదక్ జిల్లాలో

నిజాంపేట-కాశ్మీపూర్‌తండా
హవేళీఘనాపూర్-ముత్తయికోట,
దూప్‌సింగ్ తండా
చేగుంట- కిష్టాపూర్
పాపాన్నపేట- కందిపల్లి, తుమ్మయిపల్లి,
జయాపురం, షేర్‌పల్లి
శంకరంపేటఆర్-రామాయంపల్లి, ప్యాటగడ్డ
నర్సాపూర్-రూప్‌సింగ్ తండా
వెల్దుర్తి-పేరిల్లా, ఎల్కపల్లి
కౌడిపల్లి- దర్మసాగర్‌తండా, వెంకటాపూర్-జి,
కన్నారంపాంపల్లి, లింగంపల్లి,

సంగారెడ్డి జిల్లాలో

ఆందోల్-కొండారెడ్డిపల్లితండా
వట్‌పల్లి-లాక్యనాయక్‌తండా
సదాశివపేట-ముబారక్‌తండా
సిర్గాపూర్-హత్యనాయక్‌తండా
నాగిల్‌గిద్ద-ఉమ్లాతండా,
శ్యామనాయక్‌తండా
నారాయణఖేడ్-హనుమాన్ మందిర్‌తండా,
లింగనాయక్‌పల్లి, గుండుతండా

సిద్దిపేట జిల్లాలో

చిన్నకోడూరు-ఎల్లమ్మజాలు,
శంకరాయకుంట,
కుమ్మర్లపల్లి
సిద్దిపేట రూరల్-బచ్చాయిపల్లి,
నారాయణరావుపేట,
శేఖర్‌రావుపేట
నంగునూరు-సంతోష్‌నగర్
జగదేవ్‌పూర్-రమణనగర్
బెజ్జంకి-రామ్‌సాగర్
దౌల్తాబాద్-పోసాన్‌పల్లి
అక్కన్నపేట-కెప్టెన్‌తండా,
పతీరాంఅంబనాయక్‌తండా
శ్రీరాంతండా, చౌటకుంటతండా,
దాసుతండా సేవాలాల్ మహారాజ్ తండా

ఉమ్మడి మెదక్ జిల్లాలో 46 కొత్త జీపీలు

రాష్ట్ర ప్రభుత్వం కొత్త పంచాయతీలను ఏర్పాటు కోసం గెజిట్ విడుదల చేసింది. గెజిట్ ఉత్తర్వులు జారీ కావడంతో అధికారులు కూడా కొత్త పంచాయతీల ఏర్పాటు ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే పంచాయతీ అధికారులు ఏ జిల్లాలో ఏఏ మండలాల్లో ఎన్ని కొత్త పంచాయతీలు ఏర్పడే అవకాశముందో గుర్తించారు. మెదక్ జిల్లాలో అత్యధికంగా 22 కొత్త పంచాయతీలు ఏర్పడనున్నాయి. సిద్దిపేట జిల్లాలో 15, సంగారెడ్డి జిల్లాలో 9 కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడనున్నాయి. కొత్తగా ఏర్పడే 46 గ్రామ పంచాయతీలు కలిస్తే ఉమ్మడి మెదక్ జిల్లాలో 1661 గ్రామ పంచాయతీలు కానున్నాయి. మెదక్ జిల్లాలో 491, సంగారెడ్డి జిల్లాలో 656, సిద్దిపేట జిల్లాలో 514 గ్రామ పంచాయతీలు కానున్నాయి. కొత్త పంచాయతీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన పిదప ఆయా జిల్లా కలెక్టర్లు కొత్త పంచాయతీలను ప్రకటిస్తారు.

వార్డుల విభజన

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొత్త పం చాయతీలు ఏర్పడనున్నాయి. దీంతో శివారు గ్రామాలు వేరుపడి పంచాయతీలుగా ఏర్పడనున్నందున ఆ పంచాయతీల్లో వార్డుల్ని విభజించే పని షురూ చేశారు. పాత పంచాయతీల నుంచి కొన్ని శివారు గ్రామాలు, తండాలు వేరేపడి పంచాయతీలు కానున్నందున విడిపోయిన పంచాయతీల్లోనూ వార్డుల పునర్విభజన చేయాల్సి ఉంది. ఆయా గ్రామాల్లో వార్డుల విభజన ప్రక్రియను ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే చేయాల్సి ఉంది. షెడ్యూల్ వస్తే రిజర్వేషన్లు మారుతాయా..? లేక పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహిస్తారా..? అనేది స్పష్టత రావాల్సి ఉంది.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- పేదల శ్రేయస్సుకే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం
- పారామెడికల్ మంజూరు చేస్తా
- రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ-న్యాల్‌కల్







పేదల సంక్షేమమే కాంగ్రెస్ పప్రభుత్వ లక్ష్యమని, పేదల శ్రేయస్సుకోసమే మల్టీస్పెషాలిటి ఆసుపత్రిని ప్రారంభించామని రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. మండలంలో రాఘవపూర్ శివారులో పంచవటి గరుడ గంగా నది తీరాన సిద్ది సరస్వతి క్షేత్రం నందు కాశీనాథ్ బాబా భక్తుల సహకారంతో నిర్మించిన వంద పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆదివారం ఆలయ పీఠాధిపతి కాశీనాథ్ బాబా, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంతిత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి స్థానిక ప్రజలకు సేవలు చేసేందుకు ఎంతో ఉపయోగపడుతుందని, సమీప మారుమూల గ్రామాల పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు. రాఘవపూర్ శివారులో రూ. 8 కోట్లతో కాశీనాథ్ బాబా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాపించడం గొప్ప విషయమన్నారు. ఎంతటి వారైనా వైద్యుల దగ్గర తలవంచక తప్పదని, రాబోయే కాలంలో అభివృద్ధి సంక్షేమం పేదలకు సంబంధించిన అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. జిల్లాకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని, ఇంటర్నేషనల్ పాఠశాలను తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బర్దిపూర్ అవధూత గిరి, మల్లన్న గట్టు బసవలింగ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉజ్వల్ రెడ్డి, తన్వీర్, భాస్కర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, ముంగి శ్రీనివాసరెడ్డి, రాజప్ప పటేల్, జనార్దన్ రెడ్డి, రాజేష్, మునుపటేల్, రియాజుద్దీన్, విష్ణువర్ధన్ రెడ్డి, న్యాల్ కల్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కిరణ్‌గౌడ్, ఆలయ పూజారి అయ్యప్ప స్వామి, ఆసుపత్రి వైద్యులు ఆరాధన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సతీష్, నాయకులు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి ఘనస్వాగతం

ఆసుపత్రి ప్రారంభానికి విచ్చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహను ఆలయ పీఠాధిపతి కాశీనాథ్ బాబా ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మంత్రిని స్థానిక నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటన సందర్భంగా జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐ జక్కుల హనుమంతు, ఎస్సై రామునాయుడు పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు.

సర్వాయి పాపన్న బహుజన రాజుగా చరిత్రలో నిలిచారు

- ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట



17వ శతాబ్దంలో సర్వాయి పాపన్న బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి హరీశ్ రావు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నేడు రాష్ట్ర వ్యాప్తంగా పండుగ లెక్క నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. కులం, మతం, జాతి విబేధాలు లేకుండా ఒక సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ పాపన్న అని అన్నారు. గౌడ సోదరులు పాపన్న పోరాట స్ఫూర్తితో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని, గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పాపన్నగౌడ్ జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేయాలని నిర్ణయించారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం గీతా కార్మికులకు చెట్టు పన్నులు రద్దు చేస్తూ, సొసైటీ లను పునరుద్ధరణ చేస్తూ, వైన్స్ షాప్స్‌లో 15 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అనేక కార్యక్రమాలు గౌడ సంక్షేమం కోసం చేపట్టారని గుర్తు చేశారు. పదేండ్ల కేసీఆర్ హయాంలో ఎక్కడ ఏ కల్లు డిపో మీద అక్రమ కేసులు, ఆబ్కారీ శాఖ వేధింపులు, దాడులు లేకుండా కేసీఆర్ పాలన చేశారన్నారు. పెద్ద ఎత్తున ఈత వనాలను పెంచే కార్యక్రమం చేపట్టామని, గీతా కార్మికులు ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి పడిపోతే ప్రమాద బీమా ఇచ్చామని, గతంలో కేసీఆర్ రూ. 6 లక్షలు ప్రమాద బీమాగా ఇచ్చారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కల్లు డిపోల మీద దాడులు, అక్రమ కేసులు పెట్టి గీతా కార్మికులను వేధించడం దురదృష్టకరమన్నారు. తక్షణమే ఆబ్కారీ అధికారులు గీతా కార్మికులను వేధించడం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గౌడ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షంతో పంట పొలాల్లోకి నీరు

నవతెలంగాణ-గజ్వేల్



మూడు నాలుగు రోజులుగా భారీగా ఎండలు వీచి శనివారం రాత్రి గజ్వేల్ పట్టణంతోపాటు సమీపంలోని మండలాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో పత్తి, మొక్కజొన్న, వరి పొలాల్లోకి వర్షం నీరు చేరింది. కొన్నిచోట్ల వరి నాట్లు నీట మునిగాయి. మరికొన్ని చోట్ల పంట పొలాల్లో నిండుగా వర్షం నీరు నిండి ఉంది. అదేవిధంగా పత్తి చేనులో భారీగా వర్షం నీరు నిలిచింది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ముట్రాస్పల్లి, క్యాసారం, ప్రజ్ఞాపూర్, లింగరాజు పల్లి, గుండెనపల్లి తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసినట్లు రైతుల నుంచి సమాచారం. ఈ వర్షాకాలంలో ఇదే భారీ వర్షమని రైతులు తెలిపారు. గజ్వేల్ ప్రాంతంలో 80 రోజుల తర్వాత భారీ వర్షం కురిసిందని రైతులు పేర్కొంటున్నారు. జూలై 22 వరకు కూడా గజ్వేల్ ప్రాంతంలో వర్షం కురువలేదు. జూలై 22వ తేది నుంచి ప్రారంభమై నాలుగైదు రోజులు మోస్తారు వర్షాలు కురిసాయి. ఆ తర్వాత ఆగస్టు నెలలో మొదటి వారంలో వర్షాలు లేకపోవడంతో పాటు ఎండలు మండిపోయాయి. ఆగస్టు 17వ తేది రాత్రి గజ్వేల్ నియోజకవర్గంతో పాటు ఇతర నియోజకవర్గంలో భారీ వర్షాలు నమోదు అయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. జగదేవపూర్ మండలం మునిగడపలో 6.4 సెం, మీ.ల వర్షం కురియగా మర్కుక్ మండలం అంగడి కృష్టాపూర్ 4.8 సెం.మీ, రాయపోల్ మండలం రామారంలో 8.1సెం.మీ, వర్షపాతం నమోదయింది. గజ్వేల్ మండలంలో 3.6. సెం.మీ, అయినట్లు అధికారులు అంచన వేశారు. కాగా భారీ వర్షంతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రోడ్డు మార్గాన గంటల తరబడి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా రహదారిపై హైదరాబాద్ సిద్దిపేట మధ్యన ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని స్థానిక వాహనదారులు పేర్కొన్నారు. పత్తి సాగు 125 వేల ఎకరాల వరకు ఉందని అధికారులు భావిస్తున్నారు. మొక్కజొన్న ప్రస్తుతం 20 వేల వరకు ఉండగా మరో 20 ఎకరాలు పెరిగింది. వరి సాగు15 వేల ఎకరాలు రెట్టింపు అయినట్లు అధికారులు చెబుతున్నారు.

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్‌పై సభ్య సమాజం తలదించుకునే విధంగా అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ బాధ్యులు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రమేష్, కాన్షీరామ్, డాక్టర్ శంకర్‌లు డిమాండ్ చేశారు. కలకత్తా ఘటనను నిరసిస్తూ శనివారం రాత్రి నారాయణఖేడ్ పట్టణంలో డాక్టర్ల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద డాక్టర్లతో కలిసి మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాచార నిందితులను గుర్తించి వారికి ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై దాడులు చేసిన వారిని శిక్షించేందుకు ప్రత్యేక చట్టాలు రూపొందించి, కఠిన శిక్షలు అమలు చేయాలని వారు కోరారు. ముఖ్యమంత్రి హోదా ఉన్న మమతా బెనర్జీ పూర్తి అధికారం ఉన్నా నిందితులను ఉరి తీయకుండా ర్యాలీలో పాల్గొనడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సులు, నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పాపన్న పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి

- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి



బడుగు బలహీనవర్గాలకు చెందిన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవాలను వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, పరిశ్రమల మౌలిక వసతి సదుపాయాల కల్పనల చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడన్నారు. భూస్వాములు, మొగల్‌లు శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో బడుగు కులాలను ఏకం చేసి, వారికి అండగా నిలిచి పోరాటం చేశారన్నారు. పరిశ్రమల మౌలిక వసతి సదుపాయాల కల్పనల చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ లండన్‌లోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ రీఛార్డ్ ఎం ఈటన్ రాసిన ఏ సోషల్ హిస్టరీ ఆఫ్ దక్క ఏయిట్ ఇండియన్ లీవ్స్ అనే పుస్తకం ఆధారంగా సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర తెలియడం జరిగిందన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 12 మందితో సైన్యం స్థాపించి 12 వేల మంది సైన్యాన్ని తయారు చేసిన వీరుడన్నారు. బడుగులను ఐక్యం చేసుకొని ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోట జయించిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శమన్నారు. బడుగు బలహీనవర్గాల ఐక్యత, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజ రాణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, గౌడ సంఘం నేతలు, ఆశన్న గౌడ్, రమేష్ గౌడ్, నక్క నాగరాజుగౌడ్, ప్రభు గౌడ్, వివిధ సంఘాల నాయకులు కోన వేణు, మాణిక్యం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బోర్ బిగించారు కనెక్షన్ మరిచారు



- నీరు ఏరులై పారినా పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని భాగారెడ్డి పల్లెలో చెడిపోయిన బోరును రిపేర్ చేసిన మున్సిపల్ అధికారులు బోరు బిగించిన అనంతరం పైప్ లైనింగ్ కనెక్షన్ ఇవ్వడంలో నిర్లక్ష్యం చేశారు. అధికారులు పట్టించుకోకపోవడంతో కాలనీలో తీవ్ర తాగునీటి సమస్యను ఏర్పడుతుందని కాలనీవాసులు వాపోతున్నారు. జహీరాబాద్ మునిసిపల్ పరిధి లోని వార్డ్ నంబర్ 13 బాగారెడ్డిపల్లి ఎస్సీ కమ్యూనిటి హాల్ నందు బోరు మోటారు చెడి పోయింది. దానిని రిపెరుకు తీసుకుని వెళ్లి వేరే బోరు మోటారు స్టార్ట్ కాగానే వదిలి వెళ్లినారు. గత ఎనిమిది రోజులుగా త్రాగడానికి నీటి సరఫరా కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పైప్ లైనింగ్ కనెక్షన్ ఇవ్వనందున ఉదయం 12 గంటల నుంచి నీరు ఏరులై సాయంత్రం 4 గంటల వరకు నీరు వృధా గా పోతూనే ఉంది. వార్డు ప్రజలు నడవడానికి రాకుండా నీరు పారడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందు పడ్డారు. అధికారులు స్పందించి తక్షణమే పైప్ లైనింగ్ బిగించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు.

సీఎం, మంత్రుల చిత్రటాలకు క్షీరాభిషేకం



నవతెలంగాణ-మునిపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ. రెండు లక్షల రుణమాఫీలో భాగంగా రూ. రెండు లక్షల రుణ మాఫీ చేయడంపై రైతులు, కాంగ్రెస్ నాయకులు టపాసులు పేల్చి సీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డికి రైతుల పక్షాన నిలబడ్డ దామోదర రాజనర్సింహకి కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు, యువత నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర్‌కు ఘనస్వాగతం



నవతెలంగాణ-జహీరాబాద్

మంత్రి దామోదర్ రాజనర్సింహకు టీఎస్ఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్. ఆదివారం ఘన స్వాగతం పలికారు. జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్‌కల్ మండలంలో కాశీనాథ్ బాబా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి వెళుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహను హుగ్గెల్లి గ్రామ పరిధిలోని మహేందర్ పారడైస్ దగ్గర స్వాగతం పలికారు. టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ తన అనుచరులతో ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి సుభాష్ గుప్తా మాజీ కౌన్సిలర్లు జహంగీర్, మూతిరాం, యూనిస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వివాహ శుభ కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలానికి సంబంధి ంచిన వివాహ శుభ కార్యక్రమాలలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఆదివారం ఆందోల్ మండల పరిధిలోని కంసాన్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మౌనిక వివాహం సంగారెడ్డిలోని గోకుల్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. మండల పరిధిలోని డాకూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జగన్మోహన్ రెడ్డి కుమార్తె ప్రణయ, సతీష్ రెడ్డి లవివాహం కొంపల్లి లోని ఆర్డీ కన్వెన్షన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆయన కూతురు త్రిష దంపతులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు అందోల్ నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ తోపాటు ఆయా పార్టీల నాయకులు, బంధుమిత్రులు హాజరయ్యారు.

జోగిపేటలో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-జోగిపేట

కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం సాయంత్రం జోగిపేట పట్టణంలో చోటుచేసుకుంది. సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కుమ్మరి నారాయణ(50) తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి చిన్న కొడుకు కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం తన తండ్రి, అన్న వీరేశం ఇద్దరు ఒకచోట ఉంటున్నారని, తాను మాత్రం వేరేగా నివసిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరేశం తాగుడుకు బానిసై డబ్బులు, ఆస్తికోసం తండ్రితో గొడవలు పడుతున్నాడని తెలిపారు. ఈ కారణంతోనే ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చు అని తెలిపారు. ఈ మేరకు జోగిపేట ఎస్సై పాండు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు దత్తుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ- కల్హేర్

నిజాంపేట్ మండలంలోని పొడిషెట్ పల్లి గ్రామానికి చెందిన అంజయ్య కుమా రుని వివాహం నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నగేష్ సెట్, ఎంపీట ీసి గోపి నాయక్, తాజా మాజీ ఉప సర్పంచ్ అడివప్ప నాయకులు రూప్సి ంగ్ ప్రశాంత్ సాగర్, ప్రమోద్ గౌడ్, మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

లబ్దిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-మునిపల్లి

మండల కేంద్రమైన మునిపల్లి గ్రామానికి చెందిన పోతురాజు అరుణకు రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు నరేందర్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు పాటిల్, నాయకులు పరమేశ్వర్ రావు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణం లోని శేట్కార్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన ఝరాసం ఘం మండలం బిడకన్నె గ్రామం బి.వెంకట ేశం కుమార్తె వివాహానికి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ వివాహా వేడుకల్లో శివకుమార్, షాహీద్ పటేల్, వీర్ సంగప్ప, సంజీవ్, ఎన్.రాజు, జగన్న, చెంగల్ జైపాల్, బి.తుక్కన్నరైస్, బి.మాణన్న, తదితరులు పాల్గొన్నారు

రేవంత్ రెడ్డిది మాటల ప్రభుత్వం

- తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్



నవతెలంగాణ- సదాశివపేట

రేవంత్ రెడ్డిది మాటల ప్రభుత్వమని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ అన్నారు. రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు అనేక కారణాలతో సగం మంది రైతులకు మాత్రమే రుణ మాఫీ చేశారన్నారు. ఇప్పటికైన ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికి రూ. 2 లక్షల రుణమాఫీ వర్తింపచేయాలన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న పద్మశాలి సంఘం నాయకులు



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల్లో ఓటు హక్కును జోగిపేట పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు వినియోగించుకున్నారు. ఆదివారం సంగారెడ్డిలోని పద్మశాలి సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జోగిపేట నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు వాహనాలలో తరలి వెళ్లారు. ఇందులో పద్మశాలి సంఘం నాయకులు పడిగే సత్యం, చిట్యాల మధు, శ్రీనివాస్, వీరేశం, నర్సింహులు, సత్యం, లక్ష్మణ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ నుంచి కరస్గుత్తి వెళ్లే రోడ్డు మరమ్మతులు చేయాలి

- సీపీఐ(ఎం) పార్టీ డిమాండ్
- చూసి చూడనట్టు నిద్రమత్తులో ఉన్న ఆర్‌అండ్‌బీ అధికారులు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ నుంచి నాగలిగిద్ద కర్ణాటక వెళ్లే ధ్వంసమైన రోడ్డును మరమ్మతులు చేయించాలని సీపీఐ(ఎం) పార్టీ డిమాండ్ చేసింది. ఆదివారం నాగలి గిద్ద రోడ్డు సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ నారా యణఖేడ్ ఏరియా నాయకులు రమేష్ సంతోష్ లు మాట్లాడుతూ నారాయణఖేడ్ నుంచి కర్ణాటక వెళ్లే రహదారి మొత్తం ధ్వంసం కావడం వల్ల గుంతలు ఏర్పడడంతో నాగల్ గిద్ద మండల్ నుంచి నారాయణఖేడ్‌కు నారాయణఖేడ్ నుంచి కర్ణాటకకు ఇతర అవసర పనుల మీద లేదా ఆరోగ్య పరిస్థితుల వల్ల బాలింతలు,వయసు మీరిన వాళ్లు హాస్పిటల్ వెళ్లాలన్న టు వీలర్ వెహికల్‌తో ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా వర్షం పడడం వల్ల గుంతలు నీళ్లతో నిండి గుంతలు కనబడక పోవడం వల్ల త్రీ వీలర్ ఫోర్ వీలర్ వాళ్లు కూడా ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు పాడవుతున్న పరిస్థితి ఉందన్నారు. రోడ్డు మరమ్మతులు చేయించకుండా గుట్టలు తవ్విన మొరం తీసుకొచ్చి గుంతలలో వేయడం వల్ల పెద్ద వాహనాలు వెళ్లినప్పుడు దుమ్ము రావడంతో టూ వీలర్ వాహనా దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాదు రాళ్లు తేలడంతో ప్రయాణికులు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. కావున ఆర్అండ్‌బీ కళ్లు తెరిచే రోడ్డు మరమ్మతులు చేయించి ప్రయాణికులకు ప్రమాదాల నుంచి కాపాడాలని అన్నారు.

జిన్నారంలో ఫైలేరియా మాత్రల పంపిణీ



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల కేంద్రంలో జాతీయ ఫైలేరియా నివారణ కార్యక్రమ నేపథ్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోమల్ తారక్ సూచనల మేరకు ఆదివారం ఫైలేరియా నివారణ ఆల్బెండజల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక పిహెచ్‌సి బృందం చేపట్టారు .ఆరోగ్య సూత్రాలు సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు సూచిస్తూ జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ప్రత్యేకంగా వాడ వాడ తిరుగుతూ ఇంటింటికి టాబ్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ నేత నీలం శ్రీలత, ఆశా వర్కర్ నాగమణి, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారించాలి

- ఈ నెల 21న నిరాహార దీక్షను జయప్రదం చేయండి
- వాల్త్ కార్డులు మంజూరు చేయాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్



నవతెలంగాణ-సంగారెడ్డి

మోడల్ స్కూల్ (ఆదర్శ) పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వాటిపై చర్చించడం కోసం సుందరయ్య భవన్ సంగారెడ్డిలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్రా కోశాధికారి లక్ష్మారెడ్డి, ఎం ఎస్‌టీఎఫ్ రాష్ట్రా అధ్యక్షులు కొండయ్య మాట్లాడుతూ మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసి 11 ఏళ్ల అయినా ఇప్పటివరకు బదిలీలు నిర్వహించకపోవడం సరికాదని వెంటనే బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . 010 పద్దు కింద వేతనాలను చెల్లించాలని, ఉపాధ్యాయు లందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. రెండవ దఫా నియామకం అయిన ఉపాధ్యాయులకు నోషనల్ సీనియారిటీ వర్తింపచేయాలని , 40 మంది వరకు ఉపాధ్యాయులు మరణించినందున కారుణ్య నియామకాలు చేపట్టి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కేంద్రీయ విద్యాలయాల తరహాలో బోధనతోపాటు, ఆర్ట్స్, క్రాఫ్ట్స్, మ్యూజిక్ వంటి కోకరిక్యులర్ విభాగాల్లో కూడా ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలని అన్నారు. హిందీ పీజీటీ పోస్టును మంజూరు చేయాలని అన్నారు. పనిలో నాణ్యత పెరగాలంటే బదిలీల అవసరం ఉంటుందని, ఒకే పాఠశాలలో ఏళ్ల తరబడి విధులు నిర్వహించడం స్తబ్దతకు దారితీస్తుందని, సంవత్సరం క్రితం బదిలీలు నిర్వహించుటకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చి ఈరోజు వరకు బదిలీలు నిర్వహించకపోవడం సరికాదని, కోర్టు కేసులు పరిష్కారమైనందున వెంటనే బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బదిలీలు ఇతర సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21వ తేదీన శాంతియుతంగా ఇందిరాపార్క్‌లో ఒకరోజు నిరాహార దీక్ష చేయ తలపెట్టామని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా కోశాధికారి శ్రీనివాస్ రావు టీఎస్ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు ప్రభాకర్, రవీందర్, సంగమేశ్వర్, సందీప్, తార్య నాయక్ పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- మంత్రి కోమటిరెడ్డిని కోరిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



నవ తెలంగాణ-పటాన్ చెరు

పటాన్‌చెరు నియోజకవర్గంలో రహదారులను విస్తరించడంతోపాటు, మరమ్మత్తు పనులకు నిధులు కేటాయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి ని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఆదివారం బంజారాహిల్స్ లోని మంత్రి నివాసంలో కలిసి, వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు రోడ్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన పరిశ్రమలు ఉండటంతో పాటు ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండటంతో రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని దీంతో వివిధ కాలనీల ప్రజలు, ఈ ప్రాంతంలో ఉన్న ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు నిత్యం ప్రమాదాలబారిన పడుతున్నారని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు . ప్రధానంగా పటాన్‌చెరు నుంచి శంకర్‌పల్లి వరకు ఉన్న డబుల్ లైన్ రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించాలని, ఇందుకోసం రూ.70 కోట్లు కేటాయించాలని కోరారు. కిష్టారెడ్డిపేట నుంచి దౌల్తాబాద్ వయా రామేశ్వరబండ రోడ్డును సింగిల్ లైన్ నుంచి డబుల్ లైన్లుగా విస్తరించేందుకు రూ.5 కోట్లను కేటాయించాలని, పటాన్ చెరు నుంచి మల్కాపూర్ వెళ్లే రహదారి మరమత్తులకు రూ.5.25 కోట్ల ను కేటాయించాలని తెలిపారు. అలాగే బీహెచ్ఈఎల్ మెయిన్ గేటు నుంచి ఎన్.హెచ్-9 వయా వెలిమెల రోడ్డు రిపేర్లకు రూ.2.1 కోట్లను కేటాయించా లని, గుమ్మడిదల నుంచి నూత నకల్ వయా కనుకుం ట రోడ్డు విస్తరణకు రూ.6.82 కోట్లను కేటాయించాలని కోరారు. శివనగర్ నుంచి కంజర్ల రోడ్డు విస్తరణకు రూ.2 కోట్లను మంజూరీ చేయాలని ఆయన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థన పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎమ్మెల్యే ప్రతిపాదనలకు తక్షణం అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం రహదారుల మరమ్మ త్తులు, విస్తరణ విషయంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు మంత్రి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

బహుజన తొలి రాజ్యాధికార పోరాటయోధుడు పాపన్నగౌడ్

- ఢిల్లీ సింహాసనాన్ని వణికించిన బెబ్బులి
- సామాన్యుడిగా జన్మించి.. అసామాన్య పోరాటం చేసి
- బానిసత్వాన్ని ధిక్కరించి.. రాజ్యాధికారం వైపు నడిపి
- మున్సిపల్ వైస్ చైర్మెన్ నందారం నర్సింహాగౌడ్

నవతెలంగాణ- అమీన్‌పూర్

బహుజన తొలి రాజ్యాధికార పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ నందారం నర్సింహాగౌడ్ తెలిపారు. ఆదివారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మెన్ నందారం నర్సింహాగౌడ్ మాట్లాడుతూ ఢిల్లీ సింహాసనాన్ని వణికించిన బెబ్బులి పాపన్నగౌడ్ అన్నారు. సామాన్యుడిగా జన్మించి ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత, బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న అని కొనియాడారు. తెలంగాణలో అనేక కోటలను నిర్మించి ఢిల్లీ సుల్తానులను, మొగలులను ఎదిరించారని గుర్తు చేశారు. 17వ శతాబ్దానికి చెందిన బహుజన రాజుగా చరిత్ర పుటల్లోకి పాపన్నగౌడ్ ఎక్కారని కొనియాడారు. అనంతరం బాదిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే ధిక్కార స్వరాన్ని కల్గిన పాపన్న గ్రామాల్లో ప్రజలను పీడిస్తున్న కులవ్యవస్థ, భూస్వాములపై దాడులు చేయడం ప్రారంభించారని పేర్కొన్నారు. తెలంగాణలోని భూస్వాము ల గడీలపై దాడులు చేసి సంపదను కొల్లగొట్టా రని, ఆ సంపదతో ఖిలాషాపూర్‌లో నిర్మించిన కోటను రాజధానిగా ఏర్పాటు చేసుకుని అనేక కోటలను నిర్మించారని చెప్పారు. తన 12 వేల సైన్యంతో గోల్కొండ, భువనగిరి, వరంగల్ కోటలను స్వాధీన పరుచుకున్న ఏకైక బహుజన రాజుగా చరిత్రకెక్కాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-సంగారెడ్డి

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రప టానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ వందల ఏండ్ల క్రితమే బహుజనుల హక్కుల కోసం నియంత మొగులు పాలకులతో, భూ స్వాములతో, పెత్తందార్లతొ విరోచిత పోరాటం చేసి బహుజన హక్కులను కాపాడిన వీర యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయల స్ఫూర్తితో నేటి తరం యువత సామజిక హక్కుల కోసం మేరుగైన సమాజం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ప్రధాన కార్యదర్శి అమిది పురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండు రంగం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగనన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- సర్వాయి పాపన్న374 జయంతి సభలో వక్తల డిమాండ్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి సందర్భంగా గౌడ సంఘం, కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగనన్న చేపట్టిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, బీసీ జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు కేటాయించి సబ్ ప్లాన్ చట్టం చేయాలని అన్నారు. కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్ ను నియమించి బడ్జెట్లో 5వేల కోట్లు కేటాయించాలని, సంగారెడ్డి జిల్లాలో సర్దార్ సర్వాయి పాపన్న పేరుతో నిర్మిస్తున్న గౌడ భవనంకు రూ.కోటి మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు ఈత చెట్లు ఉన్న భూమిపై పొజిషన్‌లో ఉన్న సొసైటీలకు వెంటనే పట్టా సర్టిఫికెట్ ఇవ్వాలని, లేని సొసైటీలకు 560 జీవో ప్రకారం 5 ఎకరాల భూమి ఇవ్వాలని లేనిచో కొనివ్వాలని వారు డిమాండ్ చేశారు. ఆకలిని, అవమానాలను, అణిచివేతలను అనుభవించిన చేతులతోనే రాజ్యాన్ని ఏలేటందుకు దగా పడ్డ సామాన్యుల ను చేరదీసి దండు కట్టిండు. మొదట్లో ఉన్నత వర్గాల గడీలు, భూస్వాములపై దాడి చేసి ఆ సొమ్మును ఆకలితోని అలమటిస్తున్న పేదలకు పంచేవాడు అని అన్నారు. అప్పటి నుంచి పాపన్నను వీరుడిగా, కొలిచేవారు అని అన్నారు. బలిసినోళ్ల ధనాన్ని బక్కజీవులకు పంచితే గిట్టనివాళ్లు బందిపోటని పాపన్నపనై ముద్ర వేసారు. అయితే ఇప్పటికీ పాపన్న చరిత్రను కథలుగా, పద్యాలుగా పల్లెల్లో గొప్పగా కీర్తిస్తుంటారు. పెత్తందార్లపై, దోపిడి వ్యవస్థపై కొండమ సింహంల తిరుగుబాటు చేసిండు పాపన్న. ఆయన స్ఫూర్తిని నేటి బహుజనులు తీసుకోవాలని, అణచివేతకు వ్యతిరేకంగా తిరగబడాలని అదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ పెద్దలు హనుమంతు గౌడ్, డాక్టర్ స్వామి గౌడ్, సంతోష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్, సంగారెడ్డి మండల్ ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ ప్రధాన కార్యదర్శి హరీష్ గౌడ్, జిల్లా కమిటీ రవీందర్ గౌడ్ , కవి రచయిత కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్



నవతెలంగాణ రామచంద్రాపురం:

రామచంద్రాపురం డివిజన్లో ఆదివారం శ్రావణమాసం బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. శ్రీనివాస్ నగర్ కాలనీలోని ఐదు గుళ్ళ పోచమ్మ ఆలయంలో కార్పొరేటర్ పుష్ప నగేష్ ప్రత్యేకంగా బోనాలు సమర్పించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్పొరేటర్ నివాసం నుండి ఆలయం వరకు పోతరాజుల విన్యాసంతో వివిధ కళా ప్రదర్శనతో తన కుటుంబ సభ్యులతో కలిసి కార్పొరేటర్ బోనాలను తీసుకుని వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం ఆలయం వద్ద మహిళలు బోనాలతో పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. అదేవిధంగా రామచంద్రాపురం పట్టణంలోని వివిధ కాలనీలో జరిగిన శ్రావణమాసం బోనాల ఉత్సవాల కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు.

కాజిపల్లిలో పోచమ్మ తల్లి బోనాలు



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని పారిశ్రామిక పంచాయతీ ప్రాంతమైన కాజిపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండగ కార్యక్రమాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బోనాల ఊరేగింపు కార్యక్రమం ప్రత్యేకంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాచన స్వామి ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం



నవతెలంగాణ-కోహిర్

మండలంలోని స్వామి వారికి రుద్ర అభిషేకం బడంపేట గ్రామంలో రాచన స్వామి ఆలయంలో ఆదివారం శ్రావణ మాసం ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి రుద్రాభిషేకం అమ్మ వారికి కుంకుమార్చన నిర్వహించడం జరిగింది. భక్తులు అన్నపూజ, అభిషేకం, కోడెల కట్టుట (కంట్యం)పూజ, సత్య నారాయణ వృతం, ఉమా మహేశ్వర వ్రతం నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసిన దగ్గర బిల్వార్చన కుంకుమార్చన నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించి స్వామివారి ఆశీస్సులు పొంది, భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

శివనగర్ కంజర్ల రోడ్డు మరమ్మత్తులకై ఎమ్మెల్యేకు విజ్ఞప్తి



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని శివానగర్ పెద్దకంజర్ల చౌరస్తా వరకు గల ప్రధాన రహదారి మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్ నేతృత్వంలో శివానగర్ కాంగ్రెస్ బృందం పటాన్చెరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆదివారం ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఓ వినతి పత్రాన్ని అందజేస్తూ వర్షాలు ఇతరత్రాల కారణంగా గతంలో నిర్మించిన రహదారి అధ్వాన్నంగా మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి అన్న విషయాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి వారు తీసుకువచ్చారు. ప్రతినిత్యం రాకపోకలు విస్తృతంగా కొనసాగే ఈ రహదారి వెంటనే మరమ్మత్తులు చేపట్టినట్లయితే పరిసర గ్రామాల ప్రజలతోపాటు బొంతపల్లి నుంచి పటాన్చెరు సంగారెడ్డి వెళ్లే వారికి సౌకర్యవంతంగా ఉంటుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. సమస్యపై వెంటనే స్పందిస్తూ ఎమ్మెల్యే జీఎంఆర్ త్వరలోనే నిధులు మరమ్మత్తుల గాను కేటాయించనున్నట్లు తెలిపారని స్థానిక నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, స్థానిక నాయకులు మహేష్, సత్యనారాయణ, కృష్ణ, ఫహీం, మహేష్ గౌడ్, నర్సింలు బృందం పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

- మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి
- అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన



నవతెలంగాణ- అమీన్‌పూర్

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని దుర్గాభవాని నాగలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం వినాయకస్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్టాపనను వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని రెండు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. రెండు రోజుల పాటు భక్తులు భారీఎత్తున తరలివచ్చి స్వామివార్లను దర్శించుకుని విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఆద్యంతం ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఆలయాల నిర్మాణంతో మానవళికి మేలు జరుగుతుందన్నారు. నిత్యం భగవన్నామస్మరణ చేస్తే జీవిత ంలో ప్రశాంతత దొరుకు తుందని తెలిపారు. అంతకు ముందు పాండురంగారెడ్డి దంపతులు, తుమ్మల ప్రసన్న ప్రతాప్ రెడ్డి, నల్ల సరిత సత్యనారాయణ రెడ్డి, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, నల్ల మాధవ రెడ్డి, కొండకల్ల శ్రీనివాస్, ఏళ్లకొండ మహేందర్, నల్ల గోవర్ధన్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి



- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

కోల్ కతాలోని ఆర్జికర్ మెడికల్ కాలేజీ హాస్పటల్లో విధులు నిర్వహించి సెమినార్ హాలులో విశ్రాంతి తీసుకుంటున్న మెడికల్ కాలేజీ పీజీ విద్యార్థినిపై అత్యంత దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన మానవ మృగం సంజయ్ రాయ్ తో పాటు, అందులో ప్రమేయమున్న దుర్మార్గులను ప్రభుత్వం వెంటనే కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతటి పాశవిక ఘటనపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిష్పక్షపాతంగా న్యాయ విచారణ చేసి నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. నిందితులపై ప్రభుత్వం చేపట్టే చర్యలతో మహిళలకు మెడికల్ కాలేజీ విద్యార్థినిలకు ధైర్యాన్ని నింపేదిగా ఉండాలన్నారు. దేశ ప్రజలకు ధైర్యాన్ని భరోసాని కల్పించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వాని ఆయన డిమాండ్ చేశారు. బాధితుల తరుపున సీపీఐ(ఎం) పార్టీ అండగా ఉంటుందన్నారు.

చిలిపిచేడ్ నూతన ఎస్ఐ బి.యాదగిరి

నవతెలంగాణ-చిలిపిచేడ్



చిలిపిచేడ్ మండల నూతన ఎస్ఐగా బి.యాదగిరి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. తూప్రాన్ పట్టణ పరిధిలో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై చిలిపిచేడ్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఇప్పటివరకు చిలిపిచేడ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన షేక్ మహబూబ్ సిద్దిపేట జిల్లాలోని మద్దూర్ మండలానికి బదిలై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల కొరకు దృష్టి సారిస్తామని, రహదారిపై ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధల మధ్య బోనాల ఉత్సవాలు



నవతెలంగాణ -మనోహరాబాద్

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకంగా ఉన్న గ్రామ దేవతల శ్రావణమాస బోనాల ఉత్సవాలను మండలంలోని కూచారం, రంగాయిపల్లి , చెట్ల గౌరారం గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కూచారం గ్రామంలో మాజీ సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు డి నరేష్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహంకాళి అమ్మ పోచమ్మ గ్రామ దేవతలకు మహిళలు భక్తిశ్రద్ధల మధ్య బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుండే గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది. ఆయా గ్రామాలలో పెద్ద ఎత్తున మైక్ సెట్ లను ఏర్పాటు చేసి భక్తి పాటలతో పెట్టారు. అలాగే రంగాయిపల్లి గ్రామంలో నాయకులు వెంకటేష్, పాల అశోక్‌ల ఆధ్వర్యంలో గ్రామంలో పెద్ద ఎత్తున బోనాల ఉత్సవాలను నిర్వహించారు. దేవాలయం వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. సాయంత్రం గ్రామం నుంచి మహంకాళి అమ్మ దేవాలయం వరకు మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కూచారంలో జక్కిడి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోతరాజు విన్యాసాలతో డప్పు చప్పుళ్ల మధ్య మహంకాళి అమ్మకు తొట్టెల ఊరేగింపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా శబరి మాత ఆలయ 20వ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని శబరి మాత ఆలయ 20వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి వేద పండితుల చేత అమ్మవారికి అభిషేకం ఆలయ ఆవరణలో హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నార్సింగిలోని నార్సింగి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ టీపీపీ చారి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, నార్సింగి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాలేరు యోగి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బోడికే పోచయ్య, ఆకుల మల్లేశం గౌడ్, అయ్య ఆంజనేయులు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-రాయపోల్

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలవడం జరిగిందని కుమ్మరి శాలివాహన సంఘం రాయపోల్ మండల అధ్యక్షులు బొంగుల షాదుల్లా అన్నారు. ఆదివారం రాయపోల్ మండల్ ఆరేపల్లి గ్రామంలో బాధిత కుటుంబానికి బియ్యం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన నాగపూరి రాజయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి, రాజయ్య మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి అండగా ఉండేందుకు 50 కిలోల బియ్యం, రూ.2.5వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల కుమ్మరి శాలివాహన సంఘం యూత్ అధ్యక్షులు హనుమంతు రాజు, జిల్లా నాయకులు కుమ్మరి యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి రామారం స్వామి, మండల యూత్ ఉపాదక్షులు అనాజీపూర్ నాగరాజు, మండల కార్యవర్గ సభ్యులు అనాజీపూర్ కుమార్,మహేష్, శ్రీనివాస్, గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్‌పై జరిగిన దాడి పట్ల ఖండన

నవతెలంగాణ -నార్సింగి

హైదరాబాద్‌లో పాస్టర్‌పై జరిగిన దాడిని యూనివర్సల్ చర్చి పాస్టర్లు తీవ్రంగా ఖండించారు. మెదక్ పట్టణంలో యూనివర్సల్ చర్చి పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పాస్టర్ల సమావేశం ఆదివారం నిర్వహించారు. హైదరాబాద్ లోని గాజుల రామారంలో ఆగస్టు 15 రాత్రి 10 గం లకు కొందరు మతోన్మాద శక్తులు చర్చిపై, దైవ కృప ప్రార్థన మందిరం పాస్టర్ దైవ ప్రసాద్ మీద దాడి చేసి విచక్షణా రహితంగా కొట్టి తీవ్రంగా గాయ పర్చడం పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పాస్టర్ దైవ ప్రసాద్ ప్రాణాపాయ స్థితిలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని అన్నారు. పాస్టర్ దైవ ప్రసాద్ మీద చేసిన దాడిని ఖండిస్తున్నామని, ప్రభుత్వం మతోన్మాద శక్తులను కట్టడి చేసి, ఇలాంటి అసాంఘిక సంఘటనలపై దృష్టి సారించాలని, క్రైస్తవులపై, చర్చిలపై దాడులను నిలువరించాలని కోరారు. మెదక్ జిల్లా పాస్టర్లు అందరూ ముక్త కంఠంతో ఈ ఘటనపై పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. ఈ సమావేశంలో యూనివర్సల్ చర్చ్ పాస్టర్స్ అసోసియేషన్ మెదక్ జిల్లా అధ్యక్షుడు రెవ. ఎన్.బీ. సంజీవరావు, ఉపాధ్యక్షుడు థియోడర్, ప్రధాన కార్యదర్శి సొలొమోను రాజు, అదనపు కార్యదర్శి యోబు, వివిధ మండల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, యోహాను, డేవిడ్, జోసెఫ్, ప్రసాద్, దేవదాసు అమోస్, స్టీఫెన్, జోయెల్, శామ్యూల్, పద్మారావు, సీమోన్, ప్రభుదాస్, నోవా పాల్ తదితర పాస్టర్లు పాల్గొన్నారు.

అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి

- ఎస్ఐ అపూర్వ రెడ్డి

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన నారాయణరావుపేట మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. ఎస్ఐ అపూర్వ రెడ్డి తెలిపిన వివిరాల ప్రకారం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన పోతుల అరుణ్ (23) హైదరాబాదులో ఐదు ఏళ్ల నుంచి హాస్టల్లో ఉండి చదువుకుంటున్నాడు. రెండు నెలల కింద ఇంటికి వచ్చాడు. అప్పటి నుంచి బాధతో దిగులుగా ఉంటున్నాడు. ఈనెల 12వ తేదీన హైదరాబాద్ క వెళ్లి తిరిగి 14వ తేదీన తిరిగి సాయంత్రం వచ్చాడు. అప్పటి నుంచి సరిగా మాట్లాడడం లేదు తల్లిదండ్రులు పనులు నిమిత్తం సిద్దిపేటకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చారు. ఇంటికి తాళం వేసి ఉండి వెనుక వైపు నుంచి తలుపు తీసి ఉండగా ఇంట్లోకి వెళ్లి చూసేసరికి దూలానికి చీరతో ఉరి వేసుకున కనిపించాడు. వెంటనే కిందికి దింపి చూసేసరికి నోటి నుంచి పురుగులు మందు వాసన వచ్చింది. ఫోన్లో సారీ డాడీ మమ్మీ అని ఉందని తెలిపారు. తన కుమారుడి మరణం పై ముగ్గురు పై అనుమానం ఉందని మృతుని తండ్రి పోతుల రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ హాలులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు. పాపన్న గౌడ్ జీవితము అందరికీ ఆదర్శమని, వారి ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల జీవిత చరిత్ర పోరాట పటిమా నాయకత్వ లక్షణాలు నేటి యువతరానికి ఆదర్శం కావాలని తెలిపారు. పాపన్న గౌడ్ పేద కుటుంబంలో పుట్టి గొప్ప నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని ప్రజలను పీడిస్తున్న జమీందారుల నుంచి విముక్తి కలిగించారన్నారు. మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ మంచి సమాజ నిర్మాణానికి పాటుపడాలని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మహనీయుల చరిత్రను నేటి సమాజానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాజుగౌడ్, మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, వైస్ చైర్మెన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ గౌడ్ సంఘం అధ్యక్షులు కృష్ణ గౌడ్, కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ గౌడ్, శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ఆవరణలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలను గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పాపన్న గౌడ్, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు సిద్దా గౌడ్, మల్లేశం గౌడ్,వెంకట్ గౌడ్, యాద గౌడ్, రాజేంద్ర గౌడ్, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్, బాలా గౌడ్, అంజా గౌడ్, ప్రశాంత్ గౌడ్,రాజు గౌడ్, సత్యనారాయణ గౌడ్ జీడి చంద్రకాంత్ గౌడ్, రఘు వర్ధన్ గౌడ్, మధు గౌడ్, ప్రణయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -వెల్దుర్తి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గోల్కొండ కోటను బద్దలు కొట్టిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒకరేనన్నారు. తనకున్న కొద్దిపాటి సైన్యంతో ఆయుధ సంపదతో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోట్లను జయించి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారత దేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు

నవతెలంగాణ-కొల్చారం

సర్వాయి పాపన్న గౌడకులస్థులకే పరిమితం కారని, బహుజనుల ప్రయోజనం కోసం పోరాటం చేశారని, ఆయన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని వరిగుంతం గ్రామ గౌడసంఘం అద్యక్షుడు బూలిపురం శేఖర్ గౌడ్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని వరిగుంతం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని గౌడసంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముత్యంగారి సంతోష్ కుమార్ మాట్లాడుతూ నవాబులకు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధ తంత్రాలతో నవాబులను తరిమి కొట్టారని తెలిపారు. మొగులాయి సైనికులతో పోరాటం చేస్తూ వీర మరణం పొందారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు అక్కంగారి శ్రీధర్ గౌడ్, ఉపాధ్యాయులు గోపాల్ గౌడ్, గౌడసంఘం నాయకులు జోగిపేట సత్యాగౌడ్, విఠల్ గౌడ్, శాఖాగౌడ్, పాండరి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కిషన్ గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ చిన్నారపు ప్రభాకర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గోవర్ధన్, షాజిద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ . మూడు వందల ఏళ్ల క్రితమే మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజన వర్గాల కోసం పోరాటం చేసిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డ్ కౌన్సిలర్ రామునిగారి శ్రీశైలం గౌడ్, ఆర్.నాగరాజు గౌడ్, భూమన్న గారి నందమ్ గౌడ్, సహదేవ్ గౌడ్, ఆర్.శివ శంకర్ గౌడ్, చిన్న లింగ మల్లికార్జున్ గౌడ్, భూమన్న గారి జానకిరామ్ గౌడ్, రామునిగారి మహేశ్ గౌడ్, జంగంపేట శ్రీధర్ గౌడ్, కానుకుంట యాదగౌడ్, చిన్న లింగ్ కార్తీక్ గౌడ్, నాగారాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని శ్రీ రేణుక మాత ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల మల్లేశం గౌడ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కీర్తించారు. ఒక్క కులానికి, వర్గానికి కాకుండా అన్ని కులాలను ఏకతాటిపైకి తెచ్చి బహుజన రాజ్య స్థాపనకు కృషి చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. సర్దార్ పాపన్న గౌడ్ ఆశయ సాధనకు బహుజనులు, దళితులు, పీడిత వర్గాలు కలిసికట్టుగా పోరాడాలని, బహుజనులు అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. భవిష్యత్ తరాలకు సర్దార్ పాపన్న గౌడ్ ఆదర్శాలను తెలియజేయాల్సిన భాధ్యత మన అందరిదన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గౌడ స్వామి గౌడ, శ్రీనివాస్ గౌడ్, సిద్దా గౌడ్, ఏఎస్ఐ మాణిక్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పాపన్నపేట

పేదలకు రాజ్యాధికార యోధుడు , మోగులాయి దౌర్జన్యాలను ఎదిరించిన ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ సేవలు మరువలేనివి ఆయన ఆశయాల సాధనకు గౌడ కులస్తులు కృషి చేయాలని మండల గౌడ సంఘం అధ్యక్షుడు బాబా గౌడ్ అన్నారు. ఆదివారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతినీ పురస్కరించుకొని మండలంలోని గౌడ కులస్తులు ఎల్లాపూర్ నుంచి మల్లంపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించి సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల మాజీ చైర్మెన్ బాలా గౌడ్, ఎల్ నరేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, యూసుఫ్ పేట సాయి, మచ్చందర్,నవీన్ గౌడ్, కిష్టగౌడ్ ప్రభుగౌడ్, రామగౌడ్, నాగభూషణం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన 374 జయంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మెన్ నహీముద్దీన్, నాయకులు సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.











నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సంగారెడ్డి రహదారిలో ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మెన్ అశోక్ గౌడ్, గౌడ సంఘం నాయకుడు వాల్దాసు మల్లేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ -పాపన్నపేట

నార్సింగి గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని సంఘం సభ్యులు స్థానిక పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా రేణుక మాత గుడి ఆవరణలో గౌడ సంఘం సభ్యులతో పాటు ఎస్ఐ వారి సిబ్బంది మొక్కలు నాటడం జరిగింది. అధ్యక్షులు పిరంగి సంతోష్ గౌడ్, ఉపాధక్షులు సాతెలి నర్సింహా గౌడ్, గౌడ సంఘ సభ్యులు మల్లా గౌడ్, పి. వెంక గౌడ్, పి.విట్టళేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ కుల గణన చేయకపోవడం రాజ్యంగ విరుద్ధం

- బాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య

నవ తెలంగాణ-నర్సాపూర్



ఒబిసి కులగణన చెయకపోవడం రాజ్యాంగ విరుద్దమని భాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య అన్నారు.ఆదివారం నర్సాపూర్‌లో బాంసెఫ్ మహసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపిని ఎన్నికలలో ప్రజలు కట్టడి చేసి తగిన బుద్ది చెప్పారన్నారు. ఓబిసిల కులాధారిత జనగణన చేయకపోవడం రాజ్యాంగం కల్పించిన హక్కులను అధికారాలను ఉల్లంఘిం చడమేనన్నారు.సెప్టెంబరు 1వ తేదిన బాంసెఫ్ 11వ తెలంగాణ రాష్ట్ర మహసభలను సంగారెడ్డి అంబేద్కర్ భవన్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహసభలో ఈవిఎంలను నిషేధించి బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు జరపాలని, బిసి జనగణన, ప్రవేటికరణ తదితర అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణను రూపొందిస్తామని చెన్నయ్య తెలిపారు. ఈ మహసభలను బహుజన మూల వాసులు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలపై లాకప్ హింస పెరిగిపోతున్నాయన్నారు. లాకప్ హింసకు పాల్పడుతున్న పోలీసులపై ఎస్సీ, ఎస్టి అట్రాసిటి కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, జాతీయ మాల మహనాడు జిల్లా అధ్యక్షుడు కల్లురి సంజీవ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆనందం తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న పద్మశాలీలు

- గజ్వేల్ లో ముగిసిన రాష్ట్ర స్థాయి పద్మశాలి అధ్యక్ష ఎన్నికలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పద్మశాలి అధ్యక్ష ఎన్నికల సందర్భంగా ఆదివారం గజ్వేల్ పట్టణంలోని పద్మశాలి కళ్యాణమండపంలో 8 మండలాలకు చెందిన పద్మశాలి ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటల నుంచి నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. దీనిలో గజ్వేల్ పోలింగ్ సెంటర్లో 682 ఓటర్లకు గాను 410 ఓట్లు పొలయ్యాయి. 60.1శాతం పోలింగ్ శాతం నమోదయిందని ఎన్నికల అధికారులకు తెలిపారు ఉదయం నుంచి 4 గంటల వరకు ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ సరళి ముగిసిందని పోలింగ్ కు సహకరించిన వివిధ గ్రామాల పద్మశాలి ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గజ్వేల్ పద్మశాలి నాయకులు పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవులపల్లి రాజారాం, సంఘం నాయకులు స్వర్గం రాజేశం తాడేపల్లి శ్రీనివాస్ దేవదాస్‌లు మాట్లాడుతూ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పద్మశాలి అధ్యక్ష ఎన్నికలు గజ్వేల్ పట్టణంలోని పోలింగ్ సెంటర్‌లో ప్రశాంతంగా జరిగిందని ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులు ఎవరు గెలిచినా వారు సిద్దిపేట ప్రాంతానికి చెందిన వారే అని పద్మశాలి ఎన్నికలకు సహకరించిన పద్మశాలి ఓటర్లు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, గాడి పల్లి శ్రీనివాస్, కమిటీ సభ్యులు సబ్బని నరేష్, ప్రేమ్ కుమార్, గాడి పల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణ పట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు

- ఎస్ఐకి రాఖీ కట్టిన విద్యార్థినిలు
- ఏస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాఖీ పండుగ
- ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షురాలు అత్తిని హారిక



నవతెలంగాణ-కొమురవెల్లి

దేశంలో మహిళల రక్షణ పట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని మండల అధ్యక్షురాలు అత్తిని హారిక అన్నారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కొమురవెల్లి మండల కమిటీ ల ఆధ్వర్యంలో కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు గౌడ్‌కు విద్యార్థినిలు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా హారిక మాట్లాడుతూ నేడు సమాజంలో స్త్రీలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. దేశంలో అత్యాచారాలు పెరుగుతున్నాయని మహిళలు, విద్యార్థులు రోడ్డుమీదికి రావాలంటే భయపడే పరిస్థితులు దేశంలో ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల రక్షణకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసి న్యాయస్థానాలు దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్, తాడూరి విక్రమ్, తిప్పారం వైష్ణవి, అస్మిత, రష్మిత పాల్గొన్నారు

అమ్మవారి దయతో ప్రజలు సంతోషంగా ఉండాలి

నవతెలంగాణ- రాయపోల్



గ్రామదేవతలకు బోనాలు ఊరేగింపులతో గ్రామాలలో ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించి అమ్మవారులకు మొక్కులు చెల్లించుకుంటారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రజలందరూ కోరుకుంటారు. దౌల్తాబాద్ మండలం అప్పాయిపల్లి గ్రామంలో ఆదివారం అమ్మవారికి బోనాల ఉత్సవాలు నిర్వహించారు. గ్రామంలో అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలందరూ కలిసి ఉత్సాహంగా నిర్వహించే పోచమ్మ బోనాల ఉత్సవాలకు గ్రామస్తులందరూ ఉల్లాసంగా పాల్గొని మొక్కులు చెల్లించుకుంటారు. పిల్లాపాపలతో కుటుంబ సభ్యులందరూ సంతోషంగా ఉండాలని రైతులు పండించే పంటలు సమృద్ధిగా పండి రైతులకు లాభాలు చేకూరాలని వర్షాలు సమృద్ధిగా కురుస్తూ చెరువులు కుంటలు నిండి జలకళ సంతరించుకోవాలని ప్రజలు పోచమ్మ అమ్మవారిని కోరుకున్నారు. ఉత్సవాలలో అప్పాయిపల్లితో పాటు బేగంపేట, ఎల్కల్, నర్సంపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా బోనాల పండుగ నిర్వహించుకున్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
సోమవారం | 19 ఆగస్టు 2024 | www.navatelangana.com

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప పోరాటయోధుడు

- జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్



నవతెలంగాణ-సిద్దిపేట

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప పోరాటయోధుడని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు, రాజకీయ, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచిందన్నారు. తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ఒక ప్రతీక అని, నాటి కాలంలో అన్ని వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వాములను కావాలని, ప్రజాస్వామ్య స్ఫూర్తితో చేసిన పోరాటం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ శాఖ అధికారి జగత్ కూమార్ రెడ్డి, గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాపన్నగౌడ్‌కు కాంగ్రెస్ నాయకుల నివాళులు



నవతెలంగాణ-సిద్దిపేట

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజలు హరి కృష్ణ పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్క్ సతీష్ కుమార్, బొమ్మల యాదగిరి, బుచ్చిరెడ్డి, మంద పాండు, గోపి కృష్ణ, కొంగ సాంబమూర్తి, మిద్దె రవి, వాహబ్, మెరుగు రాజు, అంజిరెడ్డి, ఎర్ర బోలు, రాజిరెడ్డి, చిన్న అంజాగౌడ్, జనార్ధన్ రెడ్డి, నవీన్ ముదిరాజ్, సాయినాథ్ గౌడ్, కృష్ణ, అజ్మత్, చోట అజమాత్, రాహుల్, సత్యం గౌడ్, శివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి సతీమణి, గ్రామ మాజీ సర్పంచ్ బెదురు గిరిజ ఇటీవల ప్రమాదంలో గాయమై కాలుకి చికిత్స కాగా ఆదివారం సిద్దన్నపేట స్వగృంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శించారు. ఆయన వెంట నంగునూరు మండల మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు హాజరైనారు.

రక్షాబంధన్ రాఖీ రక్షణ కవచం

- సుప్రసిద్ధ చిత్రకారులు రుస్తుం



నవతెలంగాణ-సిద్దిపేట

రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని ఆదివారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో "రాఖీ రక్షణ కవచం" రాఖీపున్నమి చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాఖీ పౌర్ణమి అక్కాచెల్లెళ్ల అన్నాతమ్ముళ్ల ఆత్మీయ ఆప్యాయతా బంధానికి రక్షణ కవచం రక్షాబంధన్ అన్నారు. రాఖీ పౌర్ణమి అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలు, ఐకమత్యం పెంపొందించాలని, ప్రపంచ మానవాళికి భారత జాతి లౌకికత్వ పరిమళాలు గుభాళించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనారుస్తుం, మొహ్మద్ సాధిక్, ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

పది పైసల నాణాలతో అద్భుత రాఖీ



నవతెలంగాణ-గజ్వేల్

రాఖీ పౌర్ణమి సందర్భంగా రామకోటి రామరాజు అక్క చెల్లెళ్ల కోసం కంటికి కనిపించని అరుదైన చిన్న పదిపైసలు (1988) నాటి నాణాలు సేకరించి వెయ్యికి పైగా ఉపయోగించి 10 అడుగుల భారీ రాఖీ చిత్రాన్ని అద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన అక్కా, చెల్లెళ్లకు అంకితమిచ్చారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న చెల్లెలు, అక్క తమ్ముడు చేసుకునే మహత్తరమైన పండుగన్నారు. అక్క చెల్లెల్ల జ్ఞాపకాలు నాలో పదిల పర్చుకొని నాలో ఉన్న కళకు పదును పెట్టి అక్క చెల్లెళ్ల రాఖీ కట్టిన చేతితోనే ఈ అద్భుత రాఖీ చిత్రాన్ని రూపొందించి చెప్పారు. దూరమైన అక్క సంధ్యారాణికి అంకితమిచ్చానని తెలిపారు. తను లేకపోయినా తన జ్ఞాపకలు మనసులో పదిలంగా దాచుకున్నానని రామకోటి రామరాజు తెలిపారు.

వాస్విక్ ఫౌండేషన్ ద్వారా పుస్తెమట్టెలు అందజేత



నవతెలంగాణ-కొమురవెల్లి

బీజేపీ మండల అధ్యక్షుడు బుర్గోజు నాగరాజు మండలంలోని లెనిన్ నగర్ గ్రామానికి చెందిన ములుగు అండాలు కనకయ్య దంపతుల కూతురు అనిత వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పుస్తె మట్టెలను అందజేశారు. పేదింటి కుటుంబ పరిస్థితిని వివరించడంతో స్పందించిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ వైస్ చైర్మెన్ నూకల భాస్కర్ రెడ్డి ఈ కానుకను పంపించినట్లు నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ అసెంబ్లీ కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, మండల ఉపాధ్యక్షులు వంగ శివారెడ్డి, మండల జాయింట్ సెక్రెటరీ దాసరి బాబు, యువమోర్చా మండల అధ్యక్షులు సానాది కరుణాకర్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శులు ములుగు మధు, కొంతం రాజు, దాసరి రాము, బూత్ అధ్యక్షులు మూటకోడూరు శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు

చింతవారి పెళ్లికి హాజరైన మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టడానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు చింత కుమార్ కుమారుడు వివాహానికి గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక కోలాభిరామ్ గార్డెన్‌లో ఆదివారం వివాహం జరగా హాజరయ్యారు. పద్మశాలి సంఘం నాయకులు బొల్లి బత్తుల శ్రీనివాస్ కూతురు వివాహానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే అధ్యక్షులు విరహత్ అలీ, జర్నలిస్టులు నాయిని యాదగిరి, సురేష్, నరసింహారెడ్డి, కౌన్సిల్ సభ్యులు ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మీ దుర్గ ప్రసాద్, అల్వాల బాలేష్, మాజీ కౌన్సిల్ సభ్యులు నక్క రేగొండ, సిద్దిపేట జిల్లా కమిటీ అసోసియేషన్ అధ్యక్షులు నేటి చిన్న సంతోష్ గుప్తా, నాయకులు విష్ణు, ప్రవీణ్, సంపత్, బిక్షపతి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వధూవదులను ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

గజ్వేల్ లోని పీఎస్ఆర్ గారెడ్డేన్‌లో చందపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు సోదరి కుమార్తె సుకన్య-రజినీకాంత్ వివాహానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షడు అక్కం స్వామి, మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు, ప్రెస్ క్లబ్ అధ్యక్షడు ఊళ్లెంగల సాయికుమార్, గండ్యాల నాగేష్, దూలం సతీష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ -గజ్వేల్

టీఎస్ సీపీఎస్ ఈఏ రాష్ట్ర నాయకుడు మల్లికార్జున్ సోదరి వివాహ కార్యక్రమంలో ఆదివారం గజ్వేల్ లో ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి , పీఆర్‌టీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటరాజం, పీఆర్‌టీయూ గజ్వేల్ మండల అధ్యక్షులు వేమారెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగం గౌడ్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి యాదగిరి ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నాగరాజు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు బీఆర్ఎస్ పార్టీ నేతలు వంటేరు ప్రతాపరెడ్డి తదితరులు నూతన జంటను ఆశీర్వదించారు.

అనారోగ్యంతో మృతి చెందిన విశ్రాంత మండల విద్యాధికారి

- నివాళులర్పించిన సీపీఐ(ఎం)బృందం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన విశ్రాంత మండల విద్యాధికారి, సీనియర్ జర్నలిస్ట్ తుంగ పవన్ తండ్రి రామస్వామి(84)అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) బృందం ఆదివారం పార్థివ దేహానికి సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొంగరి వెంకట మావో,రాళ్ల బండి నాగరాజు, బోయిని మల్లేశం,దర్శనం రమేష్, స్వర్ణం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కుస్తీపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నజర్

- క్యాడర్ కోసం బీజేపీ వెతుకులాట



నవతెలంగాణ-గజ్వేల్

పంచాయతీ ఎన్నికల్లో పట్టు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతలు పట్టు బిగించాలని, పంచాయతీ కుర్చీపై కర్చీఫ్ వెయ్యాలని రెండు పార్టీలు ప్రయత్నం చేస్తుండగా బీజేపీ పార్టీ మాత్రం క్యాడర్ కావాలని వెతుకులాటలో ఉన్నది. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల తదితర నియోజకవర్గాల్లో పట్టు కోసం నాయకులు ఇప్పటి నుంచే తమ ఆధిపత్యాన్ని గ్రామాల్లో స్థిరం చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల ప్రకారం అభ్యర్థులకు సమాచారం ఇస్తున్నారు. ఫలానా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీకి పోటీ చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు, నియోజకవర్గమైన ముఖ్య నాయకులు తన కేడర్‌కు దిశ నిర్దేశం చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో రాజకీయం కొంత వేడెక్కిందని చెప్పాలి. కొన్నిచోట్ల జేబులు నుంచి డబ్బులు కూడా ఖర్చు పెట్టుడు ప్రారంభించారు. గ్రామ స్వరాజ్యల్లో పంచాయతీ పాలక వర్గాలు కీలక పాత్ర పోషిస్తాయి. స్థానిక నాయకులే తమ గ్రామాభివృద్ధికి బాధ్యత వహించడం వల్ల స్థానిక ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తీర్చడానికి వీలుకలుగుతుంది. పంచాయతీ పాలక వర్గంలో సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యుల పాత్ర కీలకంగా ఉంటుంది. గ్రామపంచాయతీలు పదవీకాలం పూర్తి కావడంతో గత ఆరు నెలలు పైగా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. అధికారులు సరిగా పనిచేయడం లేదని, పంచాయతీలకు నిధుల కొరత ఏర్పడిందని గ్రామీణ ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం అవుతుంది. వీలైనంత త్వరగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తుంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టగా గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీ బీసీ కుల గణన ఎన్నికల నిర్వహణకు సందిగ్ధంగా ఏర్పడింది. కులగణన ప్రక్రియ అంటే తొందరగా పూర్తి కావడం జరగకపోవడంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే బీసీ కులగణన తర్వాతనే ఎన్ని కలు నిర్వహించాలని ఆ వర్గాలు పట్టుబట్టడంతో ఎన్నికల ప్రక్రియ పై ప్రభుత్వం సుదీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది.

రిజర్వేషన్లపై ఉత్కంఠ

"రిజర్వేషన్ల వర్తింపు పై గ్రామాలలో ఉత్కంఠ నెలకొంది. ప్రభుత్వం బీసీ కుల గణన చేపడితే రిజర్వేషన్ల సంఖ్య మారనున్నట్లు తెలుస్తుంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కేటాయించిన విషయం తెలిసిందే. కులాల వారీగా కేటాయించిన రిజర్వేషన్లు రెండు పర్యాయాలు వర్తిస్తాయని గత ఎన్నికల్లో ప్రభుత్వం ప్రత్యేక జీఓను అమలు చేసింది. అయితే ఇప్పటి ప్రభుత్వం ఈ రిజర్వేషన్లను మారుస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. స్థానికంగా రిజర్వేషన్ బట్టి అభ్యర్థుల ఎంపిక మార్పులు జరుగుతాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1615 గ్రామ సర్పంచులు, 14,336 వార్డు సభ్యులకు రిజర్వేషన్ వర్తింప చేస్తారు. సిద్ది పేట జిల్లాలో 449 సర్పంచ్, 4476 వార్డు సభ్యులు, మెదక్ జిల్లాలో 469 సర్పంచ్, 4082 వార్డు సభ్యులు, సంగారెడ్డి జిల్లాలో 547 సర్పంచ్, 5778 వార్డు సభ్యుల రిజర్వేషన్ల కేటాయింపు ద్వారా ఎన్నికల సమరం ముందుకు సాగుతుంది.

కాంగ్రెస్ మద్దతు కోసం వరుస కట్టిన నాయకులు

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుకో పోటీ చేయదానికి గ్రామాలలో ఇప్పటికే చాలామంది ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. అధికారంలో ఉండడంతో పార్టీ అభ్యర్థిగా పరోక్షంగా పోటీలు దిగడానికి స్థానిక నియోజకవర్గం ఇంచార్జ్‌లను ప్రసన్నం చేసుకోవడానికి తెగ ఆరాటపడుతున్నారు. నామినేటెడ్ పదవులు తోపాటు స్థానిక సంస్థల పదవుల పంపిణీ విషయంలో అధికార పార్టీ నాయకులు తలమునకలయ్యారు. ఇప్పటికే గజ్వేల్ లాంటి కొన్ని నియోజకవర్గాల్లో నామినేటెడ్ పదవులపై రసభస కొనసాగుతుండగా సర్పంచ్, ఎంపీటీసీలు, జడ్పీటీసీల ఎన్నికల అభ్యర్థుల ఎంపిక పై కూడా స్థానిక నాయకులు ఆచితూచి అడుగు వేయాలని చూస్తున్నారు. రిజర్వేషన్ ప్రక్రియ ప్రకారం కొత్తవ్యక్తులే పోటీలోకి దిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

బీఆర్ఎస్ పార్టీ పట్టు కోసం

స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు నిలుపుకోవడం కోసం బీఆర్ఎస్ పార్టీకి మరోసారి పరీక్షగా మారింది. ఎంపీ ఎన్నికల్లో ఒక సీటు కూడా రాని పరిస్థితుల్లో క్షేత్రస్థాయిలో తమ పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ గా గెలిపించుకోవాలని ఆ పార్టీ భావిస్తుంది. అయితే గత రెండు పర్యాయాలు ఆ పార్టీ అలవర్చిన సర్పంచులు ప్రజాప్రతి నిధులు అధికంగా ఉండడంతో వారిలోని చాలామందిపై ప్రజల్లో అసంతృప్తి ఏర్పడటంతో పార్టీకి కొంత, ఇబ్బందిగా మారినట్లు తెలుస్తుంది. చాలామంది నాయకులు రియాల్టర్లుగా మారి భూతగాదాల్లో తల దూర్చదంవల్ల అనేక గ్రామాల్లో నాయకులపై ప్రజల్లో వ్యతిరేక భావం ఏర్పడినట్లు చెప్తున్నారు. ఎంపీపీలు, జడ్పీటీసీలు పలువురు సర్పంచులతో పాటు ముఖ్య నాయకులు రియల్ దందా ద్వారా పలు గ్రామాల ప్రజలను ఇబ్బందుల గురి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

క్యాడర్ కోసం వెతుకుతున్న బీజేపీ

సిద్దిపేట జిల్లాలో బీజేపీ క్యాడర్ కోసం వెతుకుతుంది. స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీకి నేతలు కావాలని ఇతర పార్టీల నుంచి ఆహ్వానం పలుకుతుంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచుకున్న బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలు కూడా తన సత్తాను చాటేందుకు ప్రయత్నం చేస్తుంది.


బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న




















నవతెలంగాణ-కొండపాక

దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంబటి బాలచందర్ గౌడ్, వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు పెద్దంకుల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుకునూరు పల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య, దుద్దెడ మాజీ సర్పంచ్ మహదేవ్ గౌడ్, పెద్దంకుల శ్రీకాంత్,లింగారావు,సురేందర్ రావు, బాల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గ జెఏసి ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెఏసి కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్‌లు మాట్లాడుతూ 17వ శతాబ్దంలోనే బహుజన రాజ్యాన్ని స్థాపించి సామాజిక న్యాయంను తన పాలనలో అమలు చేసిన సామాజిక విప్లవ కారుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఈ పోరాట యోధుల వలెనే ప్రజాస్వామ్యం బలపడి, స్వేచ్ఛ దొరికిందన్నారు. ప్రపంచ చరిత్రలో తెలంగాణకు చరిత్ర ఉంటే అందులో హుస్నాబాద్ నియోజకవర్గానికి ప్రత్యేక పోరాట చరిత్ర ఉందన్నారు. సర్వాయి పాపన్న పోరాటాలు, తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటాలు, మందాపూర్ అమరులు, హుస్నాబాద్ అమరుల స్తూపం ప్రపంచ చరిత్రలో లిఖించబడి, ఆ స్ఫూర్తిని ప్రజలు కొనసాగిస్తున్నారన్నారు. ప్రజలే చరిత్ర నిర్మాతలని హుస్నాబాద్ ప్రజలు నిరూపిస్తున్నారన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను ముందుకు తీసుకొని పోవాలని, యువత ముందుండాలని అన్నారు. అపుడే సర్వాయి పాపన్న కు నిజమైన నివాళి ని అర్పించినట్లవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేడం లింగమూర్తి, బోలిశెట్టి శివయ్య, హసన్, కోమటి సత్యనారాయణ, కాంగ్రెస్ హుస్నాబాద్ మండల అధ్యక్షులు బంక చందు, కౌన్సిలర్లు వల్లపు రాజు, భూక్య సరోజన, సిపిఐ సీనియర్ నాయకులు గడిపే మల్లేష్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తామని గజ్వేల్ పట్టణంలో విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గీతా కార్మికులకు, గౌడ సంఘాలకు అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిల్ సభ్యులు రజిత గౌడ్, గౌడ సంఘం పెద్దలు నక్క రాములు గౌడ్, రాజా గౌడ్, రమేష్ గౌడ్, అశోక్ గౌడ్, రేగొండ గౌడు, గణేష్ గౌడ్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని మల్లన్న సాగర్ ముంపు గ్రామాలలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పల్లిపేట కనుక గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లిపేట కనుక గౌడ్ మాట్లాడుతూ బహుజన శ్రామిక రాజ్య స్థాపన కోసం గౌడ కుల పోరాట యోధునికి దక్కిన ఆ అరుదైన గౌరవమన్నారు..ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ కాలనీ వేములగట్టు గౌడ సంఘం అధ్యక్షులు అనుమల కాడి యాద గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ అనుమల కాడి నవీన్ గౌడ్, దొడ్ల కనక గౌడ్, తాళ్లపల్లి శ్రీను గౌడ్, చిన్నలి యాద గౌడ్, పల్లిపేట భాను గౌడ్ దమ్మి పర్ష గౌడ్, దమ్మి నవీన్ గౌడ్ దొడ్ల చందు గౌడ్, గడ్డమీద రాజు గ్రామ మాజీ ఎక్స్ సర్పంచ్ గణపురం నరసింహులు, మాజీ ఉప సర్పంచ్ పెద్ది బాలకిషన్, పురుషోత్తం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తిప్పారం కనకయ్య, ఉపేందర్ రెడ్డి గణపురం స్వామి, కోట బాబు, లక్ష్మాపురం కనకయ్య, కోట బిక్షపతి, పోదరి రాజు, నీరుడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొమురవెల్లి

బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కేజీకేఎస్ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజు గౌడ్ , ప్రధాన కార్యదర్శి గనబోయిన నర్సిములు గౌడ్, యూత్ అధ్యక్షుడు కొయ్యడ నరేష్ గౌడ్‌లు అన్నారు. పాపన్న 374వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంతో పాటు మర్రిముచ్చాల, రాసులాబాద్, ఐనాపూర్ గ్రామాల్లో పాపన్న విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాజు గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జీవితం ఎంతోమంది పోరాటయోధులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్ల విష్ణుమూర్తి గౌడ్, బూర్గు శ్రీనివాస్ గౌడ్, తురాయి నవీన్ గౌడ్,గీస బిక్షపతి,తాళ్లపల్లి వెంకటేష్ గౌడ్,శివలింగం రమేష్ గౌడ్, జనగాం శ్రీకాంత్ గౌడ్, శిఖ నరసింహులు గౌడ్, పచ్చిమడ్ల వెంకటేష్ గౌడ్, ఎంబి స్వామి గౌడ్, బుడిగె రమేష్ గౌడ్, ముత్యం పరశురాములు గౌడ్,బత్తిని నరసింహులు గౌడ్,తాళ్లపల్లి కనకయ్య గౌడ్, శివయ్య గౌడ్, కరుణాకర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,పెంటయ్య గౌడ్, తురాయి కృష్ణ గౌడ్ ,రంగారి నరేష్ గౌడ్,శిఖ శ్రీనివాస్ గౌడ్, శేఖర్ గౌడ్,స్వామి గౌడ్ ,మండల నాయకులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్వాయి పాపన్న జాతీయ పురస్కారానికి ఎంపికైన ఉపాధ్యాయుడు వడ్లకొండ శ్రీనివాస్ ను గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువ కప్పి సన్మానించారు. మండలంలోని అయా గ్రామాల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

విప్లవ బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాప న్న గౌడ్ అని గౌడ సంఘం సభ్యులు అన్నారు. ఆదివారం మండలంలోని కాన్గల్ గ్రామంలో కౌండిన్య యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి విప్లవ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని మొట్ట మొదటి సారిగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ కీర్తిని స్మరించుకొని ప్రతి గ్రామంలో పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం సభ్యులు, కౌండిన్య యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెగువను ప్రతి బహుజన బిడ్డ స్ఫూర్తిగా తీసుకొని, రాబోవు రోజుల్లో బహుజన రాజ్యాన్ని స్థాపిద్దామని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు అబ్బులు రాజలింగం గౌడ్ అన్నారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్లను ఎదుర్కొని నిలువరించిన సర్వాయి పాపన్న పోరాటపటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆదివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో కౌండిన్య గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. గౌడ సంఘం నాయకులు అధికం బాలకిషన్ గౌడ్, రిటైర్డ్ టీచర్ బాలేశం గౌడ్, బీజేపీ శ్రీనివాస్, పల్లె రామస్వామి గౌడ్, అంబటి వెంకట్ గౌడ్, అంబటి బాలేష్ గౌడ్, దుర్గేందర్ గౌడ్, పల్లె శ్రీనివాస్, శివరాజం గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

బహుజన రాజ్యాధికార పోరాట నాయకుడు, మొగల్ చక్రవర్తిని ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన గౌడ యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతిని పురస్కరించుకొని గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(గోపా) ఆధ్వర్యంలో గజ్వేల్ లోని స్థానిక ఇందిరాపార్కు వద్ద సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప పోరాట యోధుడని, బహుజనుల రాజ్యం కొరకు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కొరకు మొగల్ చక్రవర్తులను, దొరల రాజ్యాన్ని ఎదిరించి పోరాడిన గొప్ప మహనీయుడని వారి ఆశయాలను కొనసాగిస్తూ భావితరాలకు అందించాలని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నరసింహులు గౌడ్ , పోచయ్య గౌడ్ , శ్రీనివాస్ గౌడ్, లింగం గౌడ్ ,వెంకటేష్ గౌడ్, వెంకట్ గౌడ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-రాయపోల్

గోల్కొండ నవాబును ఓడించి సబ్బండ కులాలను ఏకం చేస్తూ బహుజన రాజ్యాన్ని స్థాపించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజన రాజ్యం సాధించాలని గౌడ సంఘం మండల అధ్యక్షులు పులిగారి రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 374 యేండ్ల కింద 12 స్నేహితులతో కలిసి మొదలుపెట్టిన సామాజిక విప్లవం 12 వేల సైన్యంగా ఎదిగి బహుజన రాజ్యాన్ని స్థాపించిన బహుజన చత్రపతి సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ద్రావిడ బహుజన రాజ్యాధికారం ఆకాంక్షకు ప్రతీక సర్వాయి పాపన్న గోల్కొండ నవాబులను ఓడించి సబ్బండ కులాలను ఏకం చేస్తూ దక్కన్ పీఠభూమి పై బహుజన ఘన రాజ్యాన్ని నిర్మించిన గొప్ప రాజు సర్వాయి పాపన్న. మూలవాసుల ఘన చరిత్రకు మూలం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. అందుకే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లందరూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పాపన్న సాధించిన ఘన చరిత్రను తెలంగాణాలో ప్రతి గడపకు తెలియజేస్తూ, మనం కూడా దేశంలో అదే స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం ఆకాంక్షను నెరవేర్చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మలిగారి రామచంద్రం గౌడ్, డాకొల్ల ఆంజనేయులు గౌడ్, పులిగారి నాగరాజు గౌడ్, డాకుల్ల మహేష్ గౌడ్, పులిగారి స్వామి గౌడ్, పులిగారి శివప్రసాద్ గౌడ్, పులిగారి అరవింద్ గౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలోని చరిత్రత్మక బురుజువద్ద ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న374వ జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బహుజనులు కూడా కత్తి పట్టి యుద్ధం చేయగలరని, రాజ్యాన్ని ఏళ్లగలరని నిరూపించి గోల్కొండ కోటను ఏలిన తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం డైరెక్టర్లు చెప్యాలా గౌడ్, రంగు తిరుపతి గౌడ్, బీసీ సెల్ హుస్నాబాద్ మండల ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ గౌడ్ ,కుల పెద్దలు బత్తిని మల్లేశం గౌడ్, బండి లింగయ్య గౌడ్, తాళ్లపల్లి తిరుపతి గౌడ్, ఆర్ నాగరాజు గౌడ్ , బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు .

నవతెలంగాణ-రాయపోల్

మొగులాయి గోల్కొండ నవాబులను ఎదిరించి బహుజన రాజ్యాన్ని స్థాపించిన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన్ ఉమర్ అన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్రావిడ బహుజన రాజ్యాధికారం ఆకాంక్షకు ప్రతీక సర్వాయి పాపన్న. గోల్కొండ నవాబులను ఓడించి సబ్బండ కులాలను ఏకం చేస్తూ దక్కన్ పీఠభూమి పై బహుజన ఘన రాజ్యాన్ని నిర్మించిన గొప్ప రాజు సర్వాయి పాపన్న. 374 యేండ్ల కింద 12 మంది స్నేహితులతో కలిసి మొదలుపెట్టిన సామాజిక విప్లవం 12 వేల సైన్యంగా ఎదిగి బహుజన రాజ్యాన్ని స్థాపించిన బహుజన చత్రపతి సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. మూలవాసుల ఘన చరిత్రకు మూలం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. అందుకే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లందరూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పాపన్న సాధించిన ఘన చరిత్రను తెలంగాణాలో ప్రతి గడపకు తెలియజేస్తూ, మనం కూడా దేశంలో అదే స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం ఆకాంక్షను నెరవేర్చుకుందామన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

నవ తెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతిని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి పోతుగంటి లింగం గౌడ్, బండి నర్సింలు గౌడ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్, కుమారస్వామి, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

గౌడన్నల ఆర్థికాభివృద్ధికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెండా ఊపి గౌడన్నల ర్యాలీ ప్రారంభించారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి వేడుకలు అధికారికంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మరుపల్లి శ్రీనివాస్ గౌడ్, బాలకిషన్ గౌడ్, వినోద్ గౌడ్, సాయి గౌడ్, రంగధాంపల్లి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సోదర, సోదరిమణి అనురాగానికి సంకేతం రాఖి పౌర్ణమి



- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు
- ఏకో ఫ్రెండ్లి రాఖీ అనే వినూత్న కార్యక్రమం అభినందనీయం

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు రాఖీ పౌర్ణమి రక్షా బంధన్ పర్వదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రక్షా బంధన్ అని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం అన్నింటిలో ఆదర్శంగా నిలుస్తున్నదని, ప్లాస్టిక్ నిర్మూలించే దిశగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని, రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్లాస్టిక్‌తో తయారు చేసే రాఖీలు కాకుండా సహజ సిద్ధంగా ఉండే ఆకులు, పువ్వులతో ఈ ఏటా నుంచే తమ్ముళ్లకు అన్నయ్యలకు "ఏకో ఫ్రెండ్లి రాఖీ" కట్టాలని అనే కార్యక్రమంకు శ్రీకారం చుట్టారని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ మహిళలలు స్పూర్తిగా నిలుస్తున్నారని, మానవ ఆరోగ్యం పట్ల ఆలోచించి మహిళలు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని తెలిపారు. సిద్దిపేటలో హరీశ్ రావుకి బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు రాఖీ కట్టారు.

రెండవ విడత దళితబంధు జాబితా రద్దు చేయాలి

- ఎమ్మెల్యే కవ్వంపల్లికి పర్శరాములు వినతి పత్రము అందజేత
- మళ్లీ పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని విజ్ఞప్తి



నవతెలంగాణ-బెజ్జంకి

గత ప్రభుత్వం రెండవ విడత దళిత బంధులో పారదర్శకతలోపించి అనర్హులను అర్హులుగా ఎంపిక చేసి, అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం చేసిందని రెండవ విడత దళిత బంధు జాబితాను రద్దు చేయాలని ప్రజా భవన్ యందు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వినతిపత్రమందజేసినట్టు మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన తప్పేట పర్శరాములు ఆదివారం తెలిపారు. మళ్లీ రెండవ విడత దళిత బంధు జాబితాలో అర్హులను ఎంపిక చేసి న్యాయం చేయాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను విజ్ఞప్తి చేసినట్టు పర్శరాములు తెలిపారు.

దళితుల్లో అనైక్యత పెంచేలా ఎస్సీ వర్గీకరణ

- ఈనెల 21న భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-దుబ్బాక



దళితుల మధ్య చిచ్చు పెట్టి అన్నదమ్ముల్లా కలిసున్న తమలో అనైక్యతను పెంచేలా ఎస్సీ వర్గీకరణ ఉందని, దీన్ని సుప్రీం కోర్టు వెంటనే నిలిపివేయాలని దుబ్బాక అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాల్వ లింగం, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ర్యాకం శ్రీరాములు, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కాల్వ నరేష్ డిమాండ్ చేశారు. వర్గీకరణ వల్ల ఎస్సీలు తీవ్రంగా నష్టపోతారని, రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా దక్కాలన్న అంబేద్కర్ భావజాలానికి ఇది పూర్తి విరుద్ధమన్నారు. ఎస్సీ వర్గీకరణను నిలిపివేయాలని కోరుతూ ఆదివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 21న నిర్వహించ తలపెట్టిన 'భారత్ బంద్' ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నిరసనలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు ఆస స్వామి,ఆస రాజశేఖర్, ఆస ఐక్కయ్య, పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

దండోరా దళపతికి శుభాకాంక్షలు

- ఎంఈఎఫ్ మండలం అధ్యక్షులు సల్ల శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా గత 30 ఏళ్ల నుంచి అనేక రకాలుగా పోరాటం చేస్తూ విజయంసాధించారని ఎంఈఎఫ్ మండలం అధ్యక్షులు సల్ల శ్రీనివాస్అన్నారు. ఆదివారం ఎంఈఎఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా హైదరాబాద్ తన నివాసంలో కలిశారు. మాదిగల కోసం ఎంతో శ్రమపడి విజయం సాధించినందున శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ ఉపకులాలందరినీ ఐక్యం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు అలుపెరుగని పోరాటం చేసరన్నారు. ఎస్సీ వర్గీకరణ అనుకూలంగా విజయం సాధించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు దండోరా దళపతి మందకృష్ణ మాదిగకు హైదరాబాదులోని తన నివాసంలో కలవడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, ఎంఈఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉప్పరపల్లి నాగభూషణం, ఎంఈఎఫ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి బెల్లి శ్యామల, ఎమ్మార్పీఎస్ నాయకులు బలరాం, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్బాల్ టోర్నీ విజేత మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్

నవతెలంగాణ-సిద్దిపేట



స్కూల్ లెవల్ ఫుట్బాల్ టోర్నమెంట్ లో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విజేతగా నిలిచింది. 78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట ఫుట్బాల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కూల్ లెవెల్ ఫుట్బాల్ టోర్నమెంట్‌లో పట్టణంలోని దాదాపు 10 పాఠశాల టీంలు పోటీలో పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ అంబిటాస్, తెలంగాణ మైనారిటీ స్కూల్ మధ్యలో జరుగగా 3-2 గోల్స్‌తో మైనారిటీ స్కూల్ అంబిటస్ స్కూల్ పై విజయం సాధించి కప్ గెలుచుకుంది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ ఫుట్బాల్ ప్లేయర్ తమంగ్ విన్నర్స్ కి కప్ అందించారు. రన్నర్స్ కి సీనియర్ జర్నలిస్ట్ సాజిద్ కప్ అందించగా, బెస్ట్ ప్లేయర్ గా మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థి సంపత్ నిలిచాడు. ఆయనకు మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగభూషణం మోమేంటో అందించారు. కార్యక్రమంలో కోచ్ అక్బర్ నవాబ్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్‌లో బోనాలు



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ లో ఆదివారం గ్రామ దేవతలకు బోనాలు తీశారు. డప్పు చప్పులతో శివసత్తుల శిగాలతో, పోతరాజుల విన్యాసాలతో, జమిడిక మోతలతో బోనాలను ఊరేగిస్తూ మహాకాలమ్మ ,పోచ్చమ్మ ,దుర్గమ్మ దేవాలయంలో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల నేపథ్యంలో గ్రామంలో బందువులతో కిటకిటాలాడింది.

సీనియర్ జర్నలిస్టుకు పితృ వియోగం

- అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ తుంగ పవన్ తండ్రి విశ్రాంత మండల విద్యాధికారి రామస్వామి (84)గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదివారం మృతదేహంపై పూల మాల వేసి నివాళులర్పించి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు

గుండెపోటుతో విప్లవ ఉద్యమకారుడు మృతి

నవతెలంగాణ- రాయపోల్



గుండెపోటుతో విప్లవ ఉద్యమకారుడు చింతకుంట లింగం మృతి చెందిన సంఘటన దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఆయన సహచరులు చీకోడు ఆశా గౌడ్, సంఘని నారాయణ లింగ మృతదేహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూరంపల్లి గ్రామానికి చెందిన చింతకుంట లింగం అకాల మరణానికి చింతిస్తూ, చింతకుంట లింగం 1989 నుంచి విప్లవ ఉద్యమంలో ముఖ్య కార్యకర్తగా పని చేశాడు. 1993 నుంచి సీపీఐ (ఎంఎల్) జనశక్తి గ్రామ శాఖ అధ్యక్షులుగా 1995 వరకు కొనసాగారు. గ్రామ కార్యదర్శిగా చీకోడ్ ఆశా గౌడ్, సంఘని నారాయణ మేము విప్లవ ఉద్యమానికి రెండు చక్రాలుగా, బండి ఇరుసుగా కొనసాగడం జరిగిందన్నారు. ఒక దశలో సీపీఐ ఎంఎల్ పీపుల్స్ వార్, సీపీఐ ఎంఎల్ జనశక్తి పార్టీల మధ్య వైరుధ్యాలు కొనసాగిన సందర్భంలో కూడా మా గ్రామంలో ఎలాంటి గొడవలు ,ఘర్షణలు జరగకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా విప్లవోద్యమాలకు వెన్నుదన్నుగా నిలవడం జరిగిందన్నారు. సిద్దిపేటలో విద్యుత్ పోరాటంలో, రైతుల నల్లి పురుగు ఉద్యమంలో కామ్రేడ్ దేగల సుభాష్ నాయకత్వంలో పనిచేసి విప్లవోద్యమాన్ని ముందుకు నడిపించడంలో పాత్ర గ్రామంలో కీలకంగా ఉండేదని, ఆ తరంలో పని చేయడం జరిగిందని పేర్కొన్నారు. వారి త్యాగాన్ని నేటికీ పలువురు గ్రామస్తులు గుర్తు చేసుకుంటున్నారు. లింగం మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మండలం బీజేపీ నాయకులు

నవతెలంగాణ-తొగుట



వివాహ వేడుకల్లో మండలం బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఆదివారం చందపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్ సోదరిడి కుమార్తె సుకన్య రజినీకాంత్ వివాహం గజ్వేల్ పీన్ఆర్ గారెడ్డేన్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకల్లో మండలం బీజేపీ నాయకులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో జిల్లా నాయకులు విభూ షణ్ రెడ్డి రెడ్డి, కడారి నరేంద్ర, మాజీ ఎంపీటీసీ కంఠ ణాల నరసింహులు, మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు, నాయకులు ఉపాధ్యక్షులు స్వామి రెడ్డి, చందు గౌడ్, సీనియర్ నాయకులు, ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్, బెజగామా అంజనేయులు, బొడ్డు సతీష్ కుమార్, పాల్గొన్నారు.

తోబుట్టువుల బాంధవ్యానికి ప్రతీక " రాఖీ "

సోదర
సోదరీమణుల బాంధవ్యం కలకాలం
నిలవాలని అత్యంత పవిత్రంగా చేసుకునే పండుగ రాఖీ
పండుగ. సోదరికి అండగా సోదరుడు జీవితాంతం తోడుగా
ఉంటామని భరోసా ఇచ్చే పండుగ, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య
ప్రేమానురాగాలకు ప్రతీకగా చేసుకునే పండుగనే రాఖీ పండుగ.
రాఖీ పండుగని రాఖీ పౌర్ణమి అంటారు. అనాది ఆచారంగా
వస్తున్న రాఖీ పౌర్ణమి పండుగ నేడు ప్రత్యేక
అవశ్యకతను సంతరించుకుంది.



నవతెలంగాణ-బెజ్జంకి

సమాజంలో మానవతా విలువలు మంటగలుస్తున్న నేటి రోజుల్లో అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ప్రేమకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వంటి పండుగలు చేసుకోవాల్సిన అవశ్యకత అవసరం ఎంతైనా ఉంది. సోదర సోదరీమణుల మధ్య ఉండే అనుబంధానికి, ప్రేమానురాగాలకు అద్దం పట్టే పండుగ రాఖీ పండుగ కావడంతో మానవ సంబంధాల మెరుగుదలకు, విచక్షణకు ఈ పండుగ దోహదం చేస్తుంది. రాఖీ పండుగను రక్తం పంచుకుని పుట్టిన సోదర సోదరీమణుల మధ్య చేసుకోవాలని ఏమి లేదు. ఏ బంధుత్వం ఉన్నా లేకపోయినా సోదరుడు, సోదరి అన్న భావన ఉన్న ప్రతి ఒక్కరూ రక్షాబంధనాన్ని కట్టి వారి క్షేమాన్ని కోరుకోవచ్చు. ఆత్మీయుల మధ్య అనుబంధాలకు, ఐక్యమత్యానికి, పరస్పర సహకారానికి చిహ్నంగా రక్షాబంధనం నిలుస్తుంది. మండల కేంద్రంలో రాఖీ విక్రయ కేంద్రాలు ఆడపడచులతో కిటకిటలాడాయి.



రాఖీ పౌర్ణమి ఆచారానికి మూలం

పూర్వం దేవతలు రాక్షసులకు మధ్య సుదీర్ఘంగా యుద్ధం సాగడంతో యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు, తన పరివారమంతటినీ కూడగట్టుకుని అమరావతిలో తలదాచుకున్నాడని భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచించి రాక్షసరాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకుని భర్త దేవేంద్రుడికి యుద్ధం చేయాలనే ఉత్సాహాన్ని కల్పించి ముందుకు పంపుతుంది. ఆ రోజే శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను అత్యంత భక్తితో పూజించి 'రక్షను దేవేంద్రుడు చేతికి కడుతుంది. దేవతలందరూ ఆ రక్షలను ఇంద్రుడి చేతికి కట్టి యుద్ధానికి పంపిస్తారు. యుద్ధానికి వెళ్ళిన ఇంద్రుడు గెలిచి తిరిగి త్రిలోకాధిపత్యాన్ని సంపాదించడంతో ప్రారంభమవుతుంది రక్షాబంధనం. ఆనాడు ప్రారంభమైన రక్షాబంధనమే ఇప్పటివరకు ప్రతి యేటా సోదరిసోదరుల ఆత్మీయతకు అద్దం పడుతుంది రాఖీ పౌర్ణమి పండుగ.

అన్నాచెల్లెల అనుబంధం ఎంతో గొప్పనైనది



మానావాళి చరిత్రలో ఒక కుటుంబంలో పుట్టిన ఆడపిల్లలకు చిన్ననాటి నుంచి వెన్నంటే ఉండి పెళ్ళి చెసి మెట్టినింటికి సాగనంపే రోజు నాటికి తోబుట్టువుల అనుబంధం తెలిసివస్తుంది. తొబుట్టువుల అనుబంధం జీవితంలో గొప్పనైనది. రక్తం పంచుకుపుట్టిన అన్నాతమ్ముల్లకు తోబుట్టువులు ప్రతోయేటా ఈ ఒక్క రోజు మాత్రమే బాధ్యతగా గౌరవించడం జీవితంలో మరుపురాని రోజు. అన్నతమ్ముల క్షేమం కోరే తోబుట్టువులు ఉన్నంతకాలం అనుబంధం ఎప్పటికీ ఆనందంగా విరాజిల్లుతూ ఉంటుంది.

బోనగిరి జ్యోతి,లక్ష్మీపూర్,బెజ్జంకి

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అడుగు జాడల్లో నడవాలి

- పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు





నవతెలంగాణ-నంగునూరు

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అడుగు జాడల్లో నడవాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న 374 జయంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం చౌరస్తాలో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వివిధ గ్రామాల్లో నుంచి గౌడ కులస్తులు బైక్ ర్యాలీతో మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర చాలా ఘనమైందన్నారు. 375 సంవత్సరాల క్రితం కులం, మతం జాతి లేకుండా సమసమాజ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఆయన పదిహేడో దశాబ్దంలో బహుజన రాజుగా చరిత్ర పుటల్లో నిలిచిన మహనీయుడన్నారు. పాపన్నగౌడ్ గౌడ సోదరులందరికీ కూడా ఒక గొప్ప పోరాట యోధుడిగా ప్రతీకగా నిలిచాడన్నారు. పాపన్న గౌడ్ విగ్రహాన్ని గతంలోనే మన సిద్దిపేటలో కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రస్తుతనంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసుకోవడం కూడా చాలా సంతోషంగా ఉందన్నారు. గౌడ కార్మికుల సంక్షేమం కోసం గతంలో ప్రభుత్వాలు కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు కూడా ప్రస్తుత ప్రభుత్వం కార్మిక సంక్షేమంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నానన్నారు. హరితహారంలో భాగంగా గత ప్రభుత్వం హాయాంలో పెద్ద ఎత్తున చెరువు గట్ల మీద గానీ, ప్రభుత్వ భూముల్లోగానీ ఈత వనాలు పెంచే కార్యక్రమాన్ని కూడా చేసుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో కూడా మీ అందరి సంక్షేమం కోసం తప్పకుండా తన శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. .రాబోయే రోజుల్లో నియోజకవర్గం నుంచి రాజకీయంగా గౌడన్నలకు మంచి సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. సిద్దపేటలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య రగులుతున్న ఫ్లెక్సీల రగడ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య,సొసైటి చైర్మన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, సుడా మాజీ చైర్మన్ పాల సాయి రాం,మాజీ ప్రజాప్రతినిధులు చౌడు చెర్ల జయపాల్ రెడ్డి,కోల మహేందర్ గౌడ్,మండల గౌడ సంఘం ప్రతినిధులు, వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై నెలకొల్పాలి

- సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు
- మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు పచ్చిమడ్ల స్వామి గౌడ్



నవతెలంగాణ-కొమురవెల్లి

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై నెలకొల్పాలని మోకు దెబ్బ గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పచ్చిమడ్ల స్వామి గౌడ్ డిమాండ్ చేశారు. కమిటీ సభ్యులతో కలిసి ఆదివారం సర్వాయి పాపన్న జయంతి వేడుకలను మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహిచారు. మండలంలోని రసూలాబాద్, అయినాపూర్, కిష్టంపేట,గౌరయపల్లి,పోసాన్ పల్లి, రాంసాగర్, గురువన్నపేట, మర్రి ముచ్చాల గ్రామాలలో ' గౌడ జన హక్కుల పోరాట సమితి' మోకు దెబ్బ సంఘం ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మండలాధ్యక్షుడు మెరుగు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ అనగారిన బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అలుపెరుగనిపోరాటం చేసిన వీరుడు పాపన్న అని కొనియాడారు. మొగుల్ సామ్రాజ్యం, ఔరంగా జేబులను తరిమి కొట్టి తమ సైన్యంతో గోల్కొండ కోట పైన జండా ఎగురవేసిన గొప్ప యుద్ధ వీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నరసింహులు గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ మెరు కృష్ణ గౌడ్, బిజెపి కొమురవెల్లి మండల అధ్యక్షుడు బూర్గోజు నాగరాజు, జిల్లా కార్యదర్శి కోయడ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బూడిగే గురవయ్య గౌడ్, కోశాధికారి ముత్యం విజయ్ కుమార్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు రమేష్ గౌడ్, మండల నాయకులు దొడ్ల బిక్షపతి, దొమ్మాట సత్తయ్య, ఉప్పలయ్య,ముత్యం పర్శరాములు బత్తినీ నరసింహులు గౌడ్, రమేష్ గౌడ్, అంజయ్య గౌడ్, మల్లేశం గౌడ్,బిక్షపతి గౌడ్, ఉప్పలయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరసింహులు గౌడ్, కృష్ణ గౌడ్, సత్తయ్య గౌడ్, కనకయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, మల్లేశం గౌడ్ బాల్ నర్సయ్య ఎల్లయ్య, కిరణ్ సురేష్, రమేష్, యాదయ్య, నరసయ్య కనుక చారి, ఎస్సీ సంఘం నాయకులు మహేష్, వెంకటేశం, ఎల్లయ్య,సుదర్శన్, ఎండి అబ్దుల్లా,బాబర్, నరసయ్య, మల్లేశం, కనకయ్య నాయకులు శ్రీనివాస్, సందీప్, సంతోష్, వివిధ బహుజన కులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

మాజీ మంత్రి క్యాంప్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

నవతెలంగాణ-మర్కుక్



మాజీ మంత్రి హరీశ్ రావు క్యాంప్ కార్యాలయంపై అర్ధరాత్రి సమయంలో జై కాంగ్రెస్ అంటూ దాడి చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగదేవపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కమ్మరి బాలరాజు, యాదవ మహాసభ మర్కుక్ మండలాధ్యక్షులు గడ్డ ప్రవీణ్ యాదవ్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని ఎర్రవల్లిలో కమ్మరి బాలరాజు విలేకర్లతో మాట్లాడుతూ రాజకీయాలలో ఇలాంటి దాడులు సరికావని హితవు పలికారు. ఇలా దాడులు చేయాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వ 9 సంవత్సరాల కాలంలో హయాంలో ఒక్క కాంగ్రెస్ నాయకులు కూడా మిగిలే వారు కాదన్నారు. రుణమాఫీ పేరిట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ఏ ఒక్క గ్రామంలో కూడా ఇప్పటి వరకు 100 శాతం రైతు రుణమాఫీ పూర్తి కాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై, రైతులు మండిపడుతున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే హరీశ్ రావును రాజీనామా చేయాలని అనడం సరి కాదన్నారు. ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయని సీఎం రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుకు ఇటమైన బాబు యాదవ్, రవి కుమార్, తదితరులున్నారు.

విద్యపై పెట్టె పెట్టుబడి అనేది భవిష్యత్ తరాలకు పెట్టుబడి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

విద్య పై పెట్టె పెట్టుబడి అనేది భవిష్యత్ తరాలకు పెట్టుబడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయం జరిగిన ఎస్సీ మాదిగ విద్యార్థులకు 13 మందికి పురస్కారాలు అందించే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ జీవన ఎంప్లాయిస్ వెల్ఫేర్ సోసైటి (న్యూస్) ఆధ్వర్యంలో విద్యార్థులకు పురస్కరాలు అందించడం చాలా అభినందినీయమని, మంచి ఉద్దేశ్యంతో చేసే కార్యక్రమాలకు ఆయన సహాయం, ప్రోత్సహం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.ఆయన నెల వేతనం నుంచి రూ.లక్ష ఈ వెల్ఫేర్ సోసైటీకి అందిస్తాని, ప్రతి ఏడాది పదవతరగతిలో 10జీపీఏ సాధించిన విద్యార్థులకు స్వంత డబ్బులతో ఐ ప్యాడ్స్‌లను అందిస్తున్న, ఈ ఏడాది కూడా 75 మంది విద్యార్థులకు అందించానని అన్నారు. కేసీఆర్ విద్యను ఎంతో ప్రోత్సహించారని, దేశంలోనే అత్యధిక రెసిడెన్షియల్స్ ఉన్న రాష్ట్రం తెలంగాణ అని, ప్రతి ఎస్సీ రెసిడెన్షియల్‌లో ఇంగ్లిష్ మీడియం చేశారని, ఇంటర్‌గా అప్ గ్రేడ్ చేశారని అన్నారు. 50 రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశారని, అంబేద్కర్ ఓవర్ సిస్ స్కాలర్షిప్ ల ద్వారా పేద విద్యార్థుల విదేశీ చదవులకు రూ.20లక్షలు అందించారని గుర్తు చేశారు. ఇందులో మొదటి స్థానం పొందిన విద్యార్థులకు రూ.2 వేలు, రెండవ స్థానం పొందిన విద్యార్థులకు రూ.1.5 వేలు నగదు పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ నిర్వాహకులు కనకయ్య, బాల్ రాజ్, అస లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

బహుజనుల ఏకీకరణతోనే రాజ్యాంగ రక్షణ

నవతెలంగాణ-గజ్వేల్



బహుజనుల ఏకికరణతోనె రాజ్యాంగ రక్షణ

బహుజనుల ఏకికరణతోనే భారత రాజ్యాంగాన్ని రక్షించుకుంటామని బాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య అన్నారు. ఆదివారం గజ్వేల్ అంబేద్కర్ సర్కిల్ లో బాంసెఫ్ మహసభల పొస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మారుస్తామన్న బీజేపీని ఎన్నికలలో ప్రజలు కట్టడి చెసి తగిన బుద్ధి చెప్పారన్నారు. ఓబీసీల కులాధిరిత జనగణన చేయకపోవడం రాజ్యాంగం కల్పించిన హక్కులను అధికారాలను ఉల్లంఘించడమేనన్నారు. సెప్టెంబరు 1వ తేదిన బాంసెఫ్ 11వ తెలంగాణ రాష్ట్ర మహసభలను సంగారెడ్డి అంబేద్కర్ భవన్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహసభలో ఈవీఎంలను నిషేధించి బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరపాలని, బీసీ జనగణణన, ప్రయివేటికరణ తదితర అంశాల పై చర్చించి భవిష్యత్తు కార్యచరణను రూపొందిస్తామని చెన్నయ్య తెలిపారు. ఈ మహసభలను బహుజన మూల వాసులు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. డీబీఎఫ్ జాతీయ కార్యద్శి పి.శంకర్ మాట్లడుతూ ఇటీవల రాష్ట్రం లో ఎస్సీ, ఎస్టీల పై లాకప్ హింస పెరిగిపొతున్నాయన్నారు. లాకప్ హింసకు పాల్పాడుతున్న పొలీసుల పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చెయలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ఉద్యోగుల ఐక్య వేదిక పి.ఎల్లయ్య, దమ్మని మల్లయ్య డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, సామాజిక కార్యకర్త మహ్మద్ సుల్తాన, మైనార్టి నాయకులు కాశీం, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేత

- పార్టీ గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బండారు మహేష్





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

షెడ్యూల్ కులాల ఏబీసీడీ వర్గీకరణ కోసం గత 30 ఏళ్లుగా ఎక్కడ బెదరకుండా పోరాటం చేసి మందకృష్ణ మాదిగ విజయం సాధించారని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నాయకులు బండారు మహేష్ అన్నారు. ఆదివారం గజ్వేల్ మండలంలో శుభకార్యానికి హాజరైన స్థాయిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో అక్రమ కేసులు జైలు గోడలు సైతం ముద్దాడి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. భారతదేశ సర్వోన్నత న్యాయస్థానంలో ఎమ్మార్పీఎస్ పోరాట లక్ష్యానికి మద్దతుగా తీర్పు రావడం చాలా సంతోషమన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు ఏబీసీడీ వర్గీకరణ విజయవంతమైన సందర్భంగా తను చేసినటువంటి పోరాటం దేశ చరిత్రలోనే గొప్ప విజయం అని గుర్తుచేశారు. భారత దేశ రాజకీయ ,ఉద్యమాల చరిత్రలోఒక రూపాయి డబ్బు ఇవ్వకుండా, బీరు బిర్యానీలు పంచకుండా, నిజాయితీగా పని చేశారన్నారు. కేవలం ఒక్క పిలుపుతో ఒక్కరోజులో లక్షలాదిమందిని ఒక్క చోటికి చేర్చగలిగే ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పంజాల కుమార్ గౌడ్, రామగిరి నవీన్ కుమార్, ఆనంద సాయి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా పద్మశాలి రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు

నవతెలంగాణ-దుబ్బాక



పద్మశాలి రాష్ట్ర అధ్యక్ష పదవికి జరుగుతున్న ఎన్నికలు ఉత్సాహంగా కొనసాగాయి. అధ్యక్ష పదవికి సిద్దిపేటకు చెందిన బూర మల్లేశం, గజ్వేల్‌కు చెందిన వల్లకాటి రాజ్ కుమార్ బరిలో ఉన్నారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో ప్రచారం నిర్వహించిన ఆ ఇద్దరి అభ్యర్థుల భవితవ్యం హైదరాబాద్‌లోని రాజ్ మహల్ (కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణం)లో సోమవారం జరిగే ఎన్నికల లెక్కింపుతో తేలనుంది. ఆదివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ఆఫీసర్లుగా గాజుల రామచంద్రం,మచ్చ రాజమౌళి, గోశిక చంద్రశేఖర్, ఏజెంట్లుగా మంతూరి చంద్రశేఖర్, బింగి కృష్ణలు ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వర్తించారు. దుబ్బాక, మిరుదొడ్డి,అక్బర్ పేట భూంపల్లి మండలాలకు చెందిన 691 మంది సభ్యులకు గాను 355 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలు జరుగుతున్న తీరును దుబ్బాక పద్మశాలి సమాజం అధ్యక్షుడు గాజుల తిరుపతి పర్యవేక్షించారు.ఆయన వెంట పద్మశాలి సమాజం నాయకులు నందాల శ్రీకాంత్, పలువురున్నారు.

కేవీపీఎస్ మండల అధ్యక్షులుగా మరాటి బాలస్వామి

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కేల్లి బాలకిషన్ హాజరై మండల కమిటీ సమావేశంలో జగదేవ్‌పూర్ కెవిపిఎస్ మండల అధ్యక్షులుగా మరాటి బాలస్వామి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు భక్కెళ్లి బాలకిషన్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు నిధులు కేటాయించడంలో విఫలం చెందారని అన్నారు. జనాభా ప్రకారం గల ఎస్సీ, ఎస్టీలకు 20 శాతం నిధులు కేటాయించాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ ఎస్టీల పై దాడులు పెరిగాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి, డివిజన్ నాయకులు తుప్ప నాగరాజు, సాయి, మండల అధ్యక్షులు మరాటి బాలస్వామి, మండల నాయకులు కురాడపు బాల్ లింగం, సతీష్, రాజనర్సు, మరాఠీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

- మాజీ సర్పంచ్ శెట్టి లావణ్య దంపతులు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పిన మణికంఠ వాటర్ సర్వీసింగ్ సెంటర్‌ను మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం ప్రారంభించారు. అంతకుముందు గుండారం గ్రామ మాజీ సర్పంచ్ శెట్టి లావణ్య దంపతులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించి ప్రజలకు ఆదర్శంగా నిలువాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి లావణ్య దంపతులకు సూచించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు